జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 204 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

- 15 రోజుల్లోగా పరిష్కారం
- బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు

ముంబయి,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తవ్వాలని, ఒక

మిగతా1 2లో..

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

- వివిధ అధికారులతో కమిషనర్ భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు


మిగతా 2లో..

# స్థానిక ఎన్నికల్ని వాయిదా వేయండి.!

- రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు
- బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందికదా!
- ఇష్టారీతిన జీవో ఎలా జారీ చేస్తారు?
- రిజర్వేషన్లపై చట్టప్రకారమే ముందుకెళ్లాలి
- ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా విచారిస్తాం
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- కోర్టుల జోక్యం వద్దనుకుంటే చెప్పండి
- స్థానిక ఎన్నికలు వాయిదా వేసుకోండి
- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన
- తదుపరి విచారణ అక్టోబరు 8కి వాయిదా
- రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్
- మరోసారి మాధవరెడ్డి హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టప్రకారమే ముందుకెళ్లాలని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి (రెడ్డి జాగృతి) అనే వ్యక్తి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ అభినందన్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. బీసీ రిజర్వేషన్లను 27 నుంచి 42 శాతానికి పెంచారని, దీంతో మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60 శాతానికి పైగా వెళుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది మయూర్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగంలో 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని

మిగతా 12లో..




## పలువురు ఐపీఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్
- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సీవీ ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం



హైదరాబాద్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభు త్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు

మిగతా 12లో..

# తమిళనాడులో ఘోరం దుర్ఘటన

- నటుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట
- తొక్కిసలాట ఘటనలో 31మంది!
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

కరూర్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): కరూర్, నామక్కల్ అనే రెండు జిల్లాల్లో విజయ్ ప్రచారం చేశారు. దీని కోసం ఆయన ఉదయం చెన్నై నుండి ఒక ప్రైవేట్ విమానంలో తిరుచ్చికి వచ్చారు. తరువాత అక్కడి నుండి రోడ్డు మార్గంలో నామక్కల్ చేరుకున్నారు. కరూర్‌లో భారీ జనసందోహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమాన నాయకుడి రాక కోసం పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. అయితే ఈ ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కనీసం 31 మంది మరణించగా, డజన్ల కొద్దీ జనం గాయపడ్డారని తమిళనాడు పోలీసులు తెలిపారు. విజయ్ ప్రచారానికి పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో

మిగతా 2లో..



# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాల

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

- ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి
- శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం
- ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
- టూరిజం కంక్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ– పడుతోంది. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు–, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ– వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో

మిగతా 2లో..

- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఏటీసీ సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు

**మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్**




హైదరాబాద్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్‌గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు– విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు– నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ–సీలను అభివృద్ధి

మిగతా 2లో..

**మూసీ ఉగ్రరూపం దాల్చింది. మూసీ, ఈసీ నదుల ఉద్ధృతితో ఒక రోజు రికార్డు స్థాయిలో హైదరాబాద్ జంట జలాశయాలకు వరద పోటెత్తింది. ఇక్కడి నుంచి నీటిని విడుదల చేయడంతో పరివాహక బస్తీలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. చాదర్‌ఘాట్, ముసారాంబాగ్ బ్రిడ్జి పైనుంచి పోటెత్తిన వరదతో రాకపోకలు నిలిచిపోయాయి. మహాత్మాగాంధీ బస్టాండ్‌ను చుట్టుముట్టిన వరదతో అధికారులు బస్సుల రాకపోకలు నిలిపివేశారు.**

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ



- పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- గత 30ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా
- ఉమమడి మెదక్‌లో భారీ వర్షాలు
- నీట మునిగిన ఏడుపాయల ఆలయం
- మంజీరా నది ఉధృతితో వరదలు

హైదరాబాద్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు– ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్‌ఎంసీ సిబ్బంది

మిగతా 2లో..

## 75 ఏళ్లునిండిన వారంతా పదవులకు దూరం

- పార్టీ పదవి నుంచి తప్పకున్న నారాయణ
- సీపీఐలో కీలకంగా వ్యవహరించిన నారాయణ

హైదరాబాద్, సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): సీపీఐ నారాయణ పార్టీలోని కీలక పదవుల నుంచి తప్పుకున్నారు. గత కొన్ని ఏళ్లుగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నారాయణ తన పదవి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. పంజాబ్– చండీగఢ్‌లో జరిగిన 25వ సీపీఐ మహాసభల్లో

మిగతా 12లో..

## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదల ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

**వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్‌లో పోటీ అనుమానమే**

- బీఆర్ఎస్‌లో చేరిన పలువురితో కేటీఆర్
- కుట్రపూరిత చర్యలతోనే ఎంజీబీఎస్ మునక
- వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు
- పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత
- మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు
- ప్రజలను ఏమార్చిన కాంగ్రెస్ పార్టీ
- రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ మాత్రమే
- అప్పుడు రజనీకాంత్.. ఇప్పుడు గజనీకాంత్
- బాకీకార్డులను విడుదల చేసిన కేటీఆర్, హరీష్‌రావు




హైదరాబాద్,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ– చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో

మిగతా 12లో..

# సంపాదకీయం

## మూసీ విశ్వరూపం!

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.

# తమిళనాడులో ఘోరం దుర్ఘటన



మొదటిపేజీ తరువాయి..

తొక్కిసలాట పరిస్థితి నెలకొంది. మరోవైపు మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమిళనాడు కరూర్‌లో రాజకీయ ర్యాలీ సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటన చాలా దుఃఖం కలిగిస్తుందన్నారు. ప్రియుల్ని కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో వారికి ధైర్యం లభించాలని కోరుకుంటున్నట్లు ప్రధాని ట్వీట్ చేశారు. గాయపడ్డవారికి త్వరిత నయం కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మీట్ ది పీపుల్ నినాదంతో తమిళనాడు వెట్రి కాగం (టీవీకే) పార్టీ అధినేత, సినీ నటులు విజయ్.. ప్రతి శనివారం రెండు జిల్లాలను ఎంపిక చేసుకుని పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ శనివారం (సెప్టెంబర్ 27) నామక్కల్, కరూర్‌లలో పర్యటిస్తున్నారు విజయ్. అయితే, విజయ్ ప్రచార సభకు స్థల ఎంపిక, అనుమతి వ్యవహారం ప్రతివారం వివాదానికి దారి తీస్తోంది. పోలీసులు సూచించిన ప్రదేశాన్ని విజయ్ వర్గీయులు, ఆయన వర్గీయులు ఎంపిక చేసిన ప్రదేశాన్ని పోలీసులు నిరాకరిస్తూ వచ్చారు. దీంతో పర్యటన సాగేనా? అన్న చర్చ బయలు దేరింది. ఎట్టకేలకు పోలీసులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇవాళ్టి సభ జరిగింది. అయితే భారీగా వచ్చిన అభిమానులను నిర్వాహకులు నియంత్రించలేకపోవడంతో తొక్కిసలాట జరిగింది. విజయ్ తమిళనాడులో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారు. ప్రతి శనివారం ప్రచారం చేస్తుండగా, ఈరోజు ఆయన నామక్కల్‌లో ప్రచారం చేసి కరూర్‌కు వచ్చారు. కరూర్‌లోని వేలుచామిపురంలో విజయ్ కార్నర్ మీటింగ్ లో ప్రచారం చేశారు. చాలా కీలకమైన ప్రాంతంగా భావించే ఈ ప్రాంతంలో విజయ్‌ను చూడటానికి ఉదయం నుండి టీవీకే పార్టీ కార్యకర్తలు, విజయ్ అభిమానులు తరలివచ్చారు. . అసలే వీకెండ్, సాయంత్రం కావడంతో, వేలాది మంది కరూర్ లోని వేలుచామిపురంలో ఒకే చోట గుమిగూడారు. తమిళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో కావడంతో విజయ్‌కు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. ఆయన పార్టీ టీవీకే మీటింగ్స్ కు భారీ ఎత్తున పెద్దలతో పాటు చిన్నారులు, యువత తరలి వస్తున్నారు. ఇదివరకే విజయ్ పలు సందర్భాలలో పిల్లలు, వృద్ధులను ఇంట్లో ఉంటూ ప్రచారాన్ని చూడమని కోరారు. కానీ ఆయనను చూడటానికి చాలా మంది తరలివస్తున్నారు. వేలాది మంది ఒకేచోట గుమిగూడటంతో తొక్కిసలాట జరిగింది. దీనివల్ల చాలామంది ఊపిరాడక పలువురు ప్రాణాలు కోల్పోయారు. కొందరు కరూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనతో మొత్తం తమిళనాడు విషాదంలో మునిగిపోయింది.కరూర్‌లో జరిగిన ఘటన నన్ను ఆందోళనకు గురిచేస్తోంది. భారీ జనసమూహం కారణంగా స్పృహ కోల్పోయి ఆసుపత్రిలో చేరిన వారికి తక్షణ చికిత్స అందించాలని మాజీ మంత్రి వి. సెంథిల్‌బాలాజీ, మంత్రి సుబ్రమణియన్, జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేశాను. సమీపంలోని తిరుచ్చి జిల్లాకు చెందిన మంత్రి అన్బిల్ మహేష్‌ను కూడా యుద్ధ ప్రాతిపదికన అవసరమైన సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించాను. పరిస్థితిని వీలైనంత త్వరగా చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని అక్కడి ఏడీజీపీతో కూడా మాట్లాడాను. వైద్యులు, పోలీసులతో ప్రజలు సహకరించాలని అభ్యర్థిస్తున్నాను" అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ట్వీట్ చేశారు.

మరోవైపు పెద్ద ఎత్తున పోలీసులు, వైద్యుల సిబ్బంది ఘటన ప్రదేశంకు చేరుకుంటున్నారు. మొత్తంగా ఈ ఘటనకు కారణమైన టీవీకే పార్టీ అధినేత విజయ్ దళపతిని అరెస్ట్ చేయాలని కూడా తమిళ నాట వాదనలు విన్పిస్తున్నాయి. గతంలో తెలంగాణలో పుష్ప2 ప్రీమియర్ షో నేపథ్యంలో చోటుచేసుకున్న తొక్కిసలాట నేపథ్యంలో రేవతి అనే మహిళ మరణించడంతో దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్గా రియాక్ట్ అయ్యింది.పోలీసులు ముందస్తు అనుమతిలేకుండా వచ్చినందుకు అల్లు అర్జున్ ను అరెస్ట్ కూడా చేశారు . మరీ ఇప్పుడు ఏకంగా 40 మంది వరకు దుర్మరణంకు కారణమై, అదే విధంగా అనేక మంది ఇంకా ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో విజయ్ దళపతిని అరెస్ట్ చేయాలని డిమాండ్ లు వస్తున్నాయి.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ



మొదటిపేజీ తరువాయి..

వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ



మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు-చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ వానలకు రోడ్లన్నీ జలయమయ్యాయి. కొండాపూర్ మండలం సైదాపూర్ నుంచి అనంతసాగర్ వెళ్లే రహదారి వరద కారణంగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలియిపోయాయి. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దగ్గర మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. గర్భగుడిని ముంచెత్తి అమ్మవారి పాదాలను తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆనకట్ట నుంచి 85,396 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.

ఏడుపాయల రెండో, మూడో బ్రిడ్జి వద్ద ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉంది. కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి నుంచి ఏడుపాయలకు వెళ్లే మొదటి బ్రిడ్జి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి నుంచి వెళ్లాలని సూచిస్తున్నారు. ఇకపోతే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పలు వాగులు ఉప్పొంగడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవల్ వంతెనల పైనుంచి వాగుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. మహాదేవపూర్ మండలం చంద్రపల్లి వాగు ఉధృతి పెరగడంతో అన్నారం, నాగపల్లి, మద్దులపల్లి, పలుగుల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం మండలం దామెరకుంట గుండ్రత్ పల్లి మధ్యలో అలుగు వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచాయి. మహాదేవపూర్, కాటారం, పలిమేల, మలహార్, మహా ముత్తరం మండలలో భారీ వర్షం కురుస్తుంది.

## మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

మొదటిపేజీ తరువాయి..

వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్‌మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెంట్‌కు సరళీకృత పక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమితికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ- అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎ-కై-÷-సజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

## సోనమ్ వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలు

శ్రీనగర్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్‌చుక్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు- అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారిని ఇటీవల అరెస్టు చేసినట్లు- చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్‌కు పంపినట్లు- తెలిపారు. లద్దాఖ్‌లో చెలరేగిన హింస వెనుక వాంగ్‌చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటు-చేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీ-వల అరెస్టు చేశాం. అదేవిధంగా వాంగ్‌చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లో 'ది డాన్' నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌నూ సందర్శించారు. వాంగ్‌చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది' అని డీజీపీ జామ్వాల్ తెలిపారు. లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీ-వలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారని, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. వారిలో దాదాపు 10-12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్టు-చెప్పారు. లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు- పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీ-వల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే.

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం



మొదటిపేజీ తరువాయి..

ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ధోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని



సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాల



మొదటిపేజీ తరువాయి..

చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు-నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కొ ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు- స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు.

## గ్రూప్ వన్‌లో మెరిసిన అనిల్ కుమార్

### కష్టపడ్డాడు డీఎస్పీ కొలువు సాధించాడు

**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఇటీవలే విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో జన్నారం మండలంలోని గాంధీనగర్ కు చెందిన నగురు అనిల్ కుమార్ 161 ర్యాంక్ సాధించి డీఎస్పీ కొలువు సాధించాడు. జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన కీర్తిశేషులు నగురు హరిదాస్ భాగ్యలక్ష్మి దంపతుల తృతీయ కుమారుడు నగురు అనిల్ కుమార్ 10వ తరగతి వరకు జన్నారం శ్రీ రాజరాజేశ్వర పాఠశాలలో, ఇంటర్మీడియట్ కరీంనగర్ సివి రామన్ కళాశాలలో, ఇంజనీరింగ్ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో చదువు పూర్తి చేసుకొని క్యాంపస్ ప్లేస్మెంట్ లో సాఫ్ట్వేర్ జాబ్ సాధించాడు. గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గ్రూప్-3 లో 862 ర్యాంకు గ్రూప్ 2లో 382 ర్యాంకు సాధించాడు. తర్వాత గ్రూప్ 1 రాసి స్టేట్ 161 వ ర్యాంక్ సాధించి, నేడు శిల్పకళా వేదిక హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీ.ఎస్పీ నియామక పత్రాన్ని అందుకోనున్నారు. తండ్రి లేకపోయినా తల్లి భాగ్యలక్ష్మి తన ముగ్గురు పిల్లలను కష్టపడి చదివించడంతో ముగ్గురు ప్రభుత్వ కొలువులు సాధించారు. మొదటి కొడుకు నగురు అరుణ్ కుమార్ ఆర్టీసీ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేస్తుండగా రెండవ కుమారుడు నగూర్ అజయ్ కుమార్ విద్యుత్ శాఖలో సబ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు, జన్నారం మండలవాసులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## పవర్ ప్లాంట్‌లో మెగా బ్లడ్ డొనేషన్ శిబిరం



**జైపూర్, సెప్టెంబర్ 27: (ప్రజాజ్యోతి) :** జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో శనివారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐఎస్ఎఫ్ అధికారులు కమాండెంట్ చంచల్ సర్కార్, అసిస్టెంట్ సుధీష్ జాకర్, ఇన్స్పెక్టర్ బాలసుబ్రహ్మణ్యం, దివార్ ఏఎస్‌తో పాటు సింగరేణి పవర్ ప్లాంట్ అధికారులు సమన్వయంతో నిర్వహించారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ రక్తాన్ని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న థలసేమియా పిల్లలకు ఉచితంగా అందజేయబడుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఎంసి మెంబర్ కాసర్ల శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సురేష్, శిరీష, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే
- బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహనీయుడు



**నిర్మల్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ కేంద్రంలో ఈరోజు స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని వారి విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు, వారు స్వాతంత్ర్య ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో, వందేమాతరం ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర్య కాంక్షను ముందుకు నడిపారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్టాఫీసుపై, కోఠీలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించారని అన్నారు. వారి ఉద్యమ స్ఫూర్తిని భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, ముత్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో శనివారం ఉదయం స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మైత్రి ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్య సదుపాయాలను పేద ప్రజలకు కూడా అందించేందుకు కృషి చేయాలని డాక్టర్ ఆర్ శ్రీనివాస యాదవ్ డాక్టర్ సులక్ష్మిని ఆదేశించారు వ్యాపార ధోర్నితోపాటు సామాజిక సేవ దృక్పథం ప్రతి వృత్తిలో అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకిన దయానంద్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ షబ్బీర్ భాష సలీం ఖాన్ జన్నారం శంకర్ జంగిల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్‌లపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలి

- ఎమ్మార్వోకు వినతి పత్రం



**ఖానాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలో అనర్హులకు ఆస్తిపరులకు కేటాయించిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని శనివారం ఎమ్మార్వో సుజాతకు వినతిపత్రం సమర్పించారు 408 బెడ్ రూంలో కోర్టులో ఫిర్యాదు చేసిన వాటిపై కేవలం 31 మందిని అనర్హులుగా తొలగించడం తప్పని ఇంకా 165 మంది అనర్హులు ఉన్నారని వామపక్ష నేతలు పసుపుల వెంకన్న సునారికారి రాజేష్ అల్లెపు పీటర్ లు ఎమ్మార్వో కు తెలిపారు ఆధార్ కార్డు ఆధారంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు ఇందులో లింగన్న రాధా సురేష్ మాజిద్ షాదుల్లా కౌసర్ కమల ఆదర్శ్ కల్పన గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీలతో అధునాతన సాంకేతిక విద్య.ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### ఏ.టీ.సీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల (ఏటిసి) ద్వారా నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని కిస్టాపూర్ గ్రామంలో 40 కోట్లతో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య (రెవెన్యూ)తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు అధునాతన సాంకేతిక విద్యను అందించేందుకు నేడు రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ సెంటర్లను ప్రారంభించిందని తెలిపారు. నేను కూడా ఒకప్పటి ఐటిఐ కళాశాల విద్యార్థినినేనని, అప్పుడు ఇంతటి సాంకేతిక పరిజ్ఞానం లేదని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్లను యువత సద్వినియోగం చేసుకుంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య(రెవెన్యూ), తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, దాముఖ కరుణాకర్, మహమ్మద్ రియాజుద్దీన్, ముత్యం సతీష్, నందు నాయక్, ముత్యం రాజన్న, దుమల్ల రమేష్, షాకీర్ అలీ, ఇందయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాల వేసిన నాయకులు

- లక్ష్మణ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్, వైస్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి లను సన్మానం.
- సంస్థ తరపున అంబేడ్కర్ సంఘం నాయకులకు సన్మానం





**వాంకిడి, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) :** హిందూ కోడ్ బిల్లు నిరాకరణ చేసిన సెప్టెంబర్ 27 ప్రజా స్వామ్యం పై దాడి చేసిన రోజని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన హిందూ కోడ్ బిల్లు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా స్వేచ్ఛ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక విప్లవాత్మక చట్టాలను ప్రవేశపెట్టారని అందులో ముఖ్యమైంది హిందూ కోడ్ బిల్లు ఒకటని,అంబేద్కర్ మహిళలకు సమాన వారసత్వ హక్కులు, విడాకులు, ఆస్తిపై హక్కులు ఇవ్వడానికి "హిందూ కోడ్ బిల్"ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్పటి ప్రజా ప్రతినిధులు నాయకులు ఈ బిల్లును అడ్డుకున్నారనీ అన్నారు. డా.అంబేడ్కర్ గారిని అవమానించారని, వేధించారని, ఆయన చేసిన సామాజిక సంస్కరణలను అడ్డుకోవడానికి పలు కుట్రలు పన్నారని అన్నారు. అదే సమయంలో డా.అంబేడ్కర్ ఓబీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేశారని. కానీ అధికార కాంగ్రెస్ నాయకత్వం దీనిని కూడా అడ్డుకుందని కార్యక్రమంలో పాల్గొన వ్యాపార వేత్త కొండా లక్మన్ బాపూజీ సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ గాదె అవినాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్, బౌద్ధ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే లు, నాయకులు ఉప్రే రోషన్,దుర్గం మనోజ్, చునార్కర్ విఠల్, నాగసేన్, ప్రతాప్ ,రమేష్ ,జాడే పాండు, శ్రీధర్ లు పాల్గొన్నారు.

## నిబద్ధతకు మారు పేరు కొండా లక్మన్ బాపూజీ







**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఆచార్య కొండా లక్మన్ బాపూజీ సేవలు మరువలేనివనీ,ఆయన నిబద్ధతకు మారు పేరనీ బహుజన నాయకులు కొనియాడారు. శనివారం వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. వాంకిడి గ్రామంలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110 సంవత్సరాల క్రితం 1915 సెప్టెంబర్ 27న వెలుగులోకి వచ్చి తెలంగాణ ఉద్యమానికి, బహుజన, బడుగు బలహీనుల హక్కులకు ఆదర్శంగా నిలిచారని వ్యాపార వేత్త , కొండా లక్మన్ బాపూజీ సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ గాదె అవినాష్,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,మండల అధ్యక్షులు దుర్గ దుర్గాజి లు అన్నారు.అంతకు ముందు కొండా లక్మన్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.బాపూజీ లాంటి మహానేత సేవలు కొత్త తరాలకు స్ఫూర్తి ఇవ్వాలి అన్నారు. కొండా లక్మన్ బాపూజీ సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యాలో 2010 నుండి మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చైర్మెన్ గాదె అవినాష్ పేర్కొన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తూ మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. అంబేద్కర్ సంఘం నాయకుల సన్మానాం అనంతరం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే లను సంస్థ తరపున సన్మానించడం జరిగింది. సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ తరపున నిర్వహించే సేవ కార్యక్రమాలు అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మాధవి దౌలత్, కార్యదర్శి పసుపునూరి చంద్ర శేఖర్,ఫీల్డ్ ఆఫీసర్ మాధవి రామచందర్, భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్ ,కార్యదర్శి రెంటికి ప్రతాప్, విఠల్, నాగసేన్ ఉప్రే రమేష్ డోంగ్రే, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలే కాదు గ్రామ, పట్టణాలు అభివృద్ధి చెందాలి

### ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సభలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఆయా సంఘాలతో పాటు గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందేల కృషి చేయాల్సిన బాధ్యత కుల సంఘాలపై ఉందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం శనివారం జరిగిన సందర్భంగా పాల్గొని ఎమ్మెల్యే ప్రసంగించారు కొండ లక్ష్మణ్ బాపూజీ కృషి శ్రమను పట్టుదలను అందరూ ఆచరించాలని కోరారు తను ఎమ్మెల్యేగా గెలిచిన తొలి రోజుల్లోనే ఆయా సంఘాల అభివృద్ధికి నిధుల కేటాయింపుకు పూనుకొని ప్రకటించానని తప్పకుండా అభివృద్ధి చేసి తీరుతానన్నారు ఒక్కసారి మాట ఇస్తే తప్పే రకంతనది కాదని ఇప్పటికే ఖానాపూర్ పట్టణానికి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయితే తమ కార్యకర్తలతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారని గుర్తు చేసారు అయితే పెండింగ్లో ఉన్న రోడ్డు వైన్డింగ్ అయితే బాగుండేదన్న ప్రజల వ్యాఖ్యల్ని సమర్థిస్తున్నానని దీనికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఖచ్చితంగా రోడ్డు వెడల్పు పనులు చేసి తీరుతామన్నారు ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొనికేని దయాకర్ నిమ్మల రమేష్ ఆకుల వెంకట్ గౌడ్ జన్నారం శంకర్ మధిరె సత్యనారాయణ రాజేందర్ శేషాద్రి లతోపాటు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ అటకట్ల రాజన్న ఎనగందుల నారాయణ రమణ అంకం లక్ష్మణ్, రాజన్న అంకం మహేందర్ జోగు రాజేశ్వర్ నడివట్ల రమేష్ భీమన్న,భీమేశ్వర్ బొప్పారం రాజేశ్వర్ శ్రీనివాస్ కొండ సుమన్ నల్ల రాజేశ్వ ర్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ



**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోజున బ్రోస్ ఎన్. జి.డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సుధాకర్ నాయక్(పి.ఓ), డాక్టర్ ఉమాశ్రీ లు క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతీ రోజు చికిత్సతో పాటుగా ఈ అదనపు పోషకాహార కిట్టును వినియోగిం చుకుని వ్యాధి నుంచి తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ సురేష్, రాంబాబు, పొచ్చన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఏఆర్ఎస్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు





**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ఏ.ఆర్.ఎస్ కళాశాలలో కరస్పాండెంట్ ముత్యం సతీష్ ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాల విద్యార్థినులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలు తయారు చేసుకొని, సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడారు. బతుకమ్మను చక్కగా తయారు చేసిన ముగ్గురికి ఎస్సై గొల్లపల్లి అనూష చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై గొల్లపల్లి అనుష మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, ఆడవాళ్లకు ఎంతో ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. కావున సద్దుల బతుకమ్మను మహిళలంతా కలిసి ఘనంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ఆధ్వర్యంలో ఎస్.ఐ గొల్లపెల్లి అనూష ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్,సయ్యద్ ఇసాక్,దుమల్ల రమేష్,మామిడిపెల్లి ఇందయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే జెడ్పిటిసిగా పోటీ చేస్తా



**జన్నారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** బి.ఆర్.ఎస్ పార్టీ అవకాశం ఇస్తే జన్నారం మండల జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తానని బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు, విద్యావంతుడు జన్నారం మండలవాసి బాధావత్ సాయికిరణ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారం మండల జెడ్పిటిసి ఎస్టి జనరల్ అయినందువలన ఎస్టి సామాజిక వర్గానికి చెందిన తనకి బి.ఆర్.ఎస్ పార్టీ జెడ్పిటిసిగా అవకాశం కల్పిస్తే ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటు, ఖానాపూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ ఎలాగైతే ప్రజా సేవ చేస్తున్నారో,తాను కూడ ప్రజాసేవ చేస్తానని అన్నారు.

## తెలంగాణ ఆడపడుచులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. . .

### కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**తాండూర్ సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి :** తెలంగాణ ఆడపడుచులకు ఎల్లప్పుడూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 36 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు మహిళలకు అండగా నిలుస్తుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో తాండూరు తహసిల్దార్ జోష్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా సీనియర్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి. ఎస్ మహేందర్ రావు సిరంగి శంకర్, గట్టు మురళీధర్ రావు, బానాయ్య, ఆర్ ఐ ఎజాస్ ఉద్దీన్, రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేసి రోడ్డుపై గల గుంతలు కూడిపిన ఆటో డ్రైవర్లు-శభాష్ ఆటోవాలా



**తాండూర్, సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి :** రెండు రోజుల గ కురుస్తున్న వర్షానికి తాండూర్ మండల కేంద్రం నుండి అచలాపూర్‌కు వెళ్లే రోడ్డుపై గుంతలు ఎక్కువగా ఏర్పడడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది అది గమనించిన తాండూర్, అచ్చులాపూర్ గ్రామానికి సంబంధించిన ఆటో డ్రైవర్స్ శ్రమదానం చేసి రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తు చేసిన ఆటో డ్రైవర్స్ ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు తాండూర్ మండల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ పాషా, మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఆటో డ్రైవర్ అచలాపూర్ డ్రైవర్లను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని చెబుతూ శ్రమధనం చేసిన ఆటో డ్రైవర్లను అభినందించారు, ప్రభుత్వ అధికారులు కూడా స్పందించి ఆ రోడ్డు మరమ్మత్తులు శాశ్వత పరిష్కారం చేయాలని వర్కోరారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు





ంగద్వాల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని,స్వాతంత్రోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని,తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని,తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు,ఆర్ డి ఓ అలివేలు,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా,వివిధ శాఖల జిల్లా అధికారులు,బీసీ సంఘం నాయకులు,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు








గద్వాల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడు,తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ గారు స్వాతంత్ర పోరాటం,నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ గారు అని కొనియాడారు. కొమరంభీం జిల్లా,వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు,ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని,శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా,ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,ఆర్ ఐ లు వెంకటేష్,హరీఫ్, కార్యాలయ సూపరి%శీ%డెంట్స్ నయీం,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్





దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి ఉమ్మడి జిల్లాలో భారీ మధ్య తరహా ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టును శనివారము జిల్లా అదనపు కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్ నాయక్ సందర్శించారు. ప్రాజెక్టుల వద్ద గేట్లు తెరవడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నీరు వదిలే సమయానికి డ్యాం వద్దకు ఎవరిని వెళ్లనివ్వకుండగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. వర్షాలు విస్తరంగా కురుస్తున్నందుకు డ్యాంలో రోజు రోజుకు నీటిమట్టం పెరుగుతూ ఉన్నదని అందుకోసం గేట్లు ఓపెన్ చేయడం జరిగిందని ఎవరు కూడా అక్కడికి వెళ్లి సెల్ఫీ ఫోటోలు దిగరాదని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## జోగులాంబని దర్శించుకున్న సీఎం సతీమణి

– అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం





అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27:దసరా పండుగ శరనవరాత్రి ఉత్సవాలు జరుగుతుండగా ఈ ఉత్సవాలకు 6వ రోజున ఐదో శక్తిపీఠం అయినటువంటి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సతీమణి కుటుంబంతో కలిసి ఆలయాలను దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి అభిషేకం అమ్మవారికి చండీ హోమం పాల్గొన్నారు. వీరికి దేవస్థానం ఆలయ అర్చకులు మర్యాదలతో స్వాగతం పలికి అర్చకుల చేత తీర్థప్రసాదాలు అందించి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,గద్వాల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీళ్ల శ్రీనివాసులు,అలంపూర్ మార్కెట్ యాడ్ చైర్మన్ దొడ్డప్ప,జోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంకుల మిద్దె కూలి బాలుడు మృతి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): మిత్రులతో కలిసి ఆడుకుంటుండగా పెంకుల మిద్దె కూలి ఆదిత్య (12) అనే బాలుడు మృతి చెందిన సంఘటన అనుగొండ గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం అనుగొండ గ్రామంలో ఆదిత్య అనే బాలుడు తన స్నేహితులతో కలిసి ఇంటి పక్కనే ఉన్న పెంకుల ఇంటి కింద ఆడుకుంటుండగా అకాల వర్షాల కారణంగా తడిసినటువంటి పెంకుల మిద్దె కూలడంతో ప్రమాదవశాత్తు పెంకులు ఇనుప దూలాలు ఆదిత్య పై పడటంతో బాలుడి తలకు తీవ్ర గాయం కాగా తనతో పాటు ఆడుకుంటున్న మిత్రులు హుటా హుటిన పరిగెత్తి ఆదిత్య తల్లిదండ్రులకు తెలపడంతో పెంకుల కింద రక్త గాయాలతో పడి ఉన్న ఆదిత్యను మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ కారులో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యలో ఆదిత్య చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలకు పండగ సెలవులు రావడంతో మిత్రులతో కలిసి జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో ముంపుకు గురవుతున్నందున గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా ప్రకటించడంతో వలస వెళ్లినటువంటి ఒక ఇంటి ముందు ఉన్న పెంకుల మిద్దె కింద ఆడు కుంటుండగా ఈ సంఘటన జరిగింది. ఇప్పటికైనా నిర్వాసిత గ్రామాల కు నిధులు మంజూరు చేసి కొత్త ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ కోరారు.

## మక్తల్‌లో బంగారు దుకాణంలో భారీ చోరీ

– 5 కేజీల వెండి, తులం బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు








మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): గోడకు కన్నం పెట్టి మహాలక్ష్మి జ్యువెలర్స్ షాప్ లో 5 కేజీల వెండి,తులం బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన మక్తల్ పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ టు రాయచూర్ వెళ్లే 167 జాతీయ ప్రధాన రహదారికి పక్కన బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాలక్ష్మి జ్యువెలర్స్ షాప్ లో శుక్రవారం అర్ధరాత్రి బంగారు దుకాణం వెనక భాగం నుండి గోడకు పెద్ద కన్నం పెట్టి అందులో నుంచి బంగారు షాపులోకి చొరబడి ఎలక్ట్రిక్ కట్టర్ తో లాకర్ డోర్ రేకును కట్ చేసి అందులో ఉంచినటువంటి 5 కేజీల వెండి,తులం బంగారు నగలను గుర్తుతెలియని దుండగులు అపహరించుకొని వెళ్లారు. బంగారు దుకాణం జాతీయ రహదారికి పక్కన ఉన్నందున దుండగులు షట్టర్ తాళాలు విరగకొట్టకుండా బంగారు షాప్ పక్కనే ఉన్న ఫాస్ట్ ఫుడ్ షాపులో నుండి మహాలక్ష్మి జువెలర్స్ షాప్ గోడకు వెనక పెద్ద కన్నం పెట్టి వెండి బంగారు నగలు ఎత్తుకెళ్లారు. బంగారు దుకాణంలో చోరీకి పాల్పడుతున్న దృశ్యాలు సిసి కెమెరాలలో రికార్డ్ అయిన ఫుటేజ్ పోలీసులకు దొరకకుండా దొంగలు సీసీ ఫుటేజ్ హార్డ్ డిస్క్ లను పట్టుకొని వెళ్లారు. ఉదయాన్నే షాప్ ను శుభ్రం చేసుకునేందుకు వచ్చిన యజమాని షాపులో దొంగతనం జరిగిందని గమనించి మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న సీఐ రాంలాల్ రాథోడ్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని బంగారు దుకాణాన్ని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## సమస్యల వలయంలో అడ్డాకుల బీసీ కాలనీ

– గుంతల మయమైన సిసి రోడ్లు.. పగిలిపోయిన డ్రైనేజీలు..
– వెలగని వీధిలైట్లు.. ఇండ్లమధ్యలో నిలిచిన మురుగునీరు – పట్టించుకోని అధికారులు..





అడ్డాకుల. సెప్టెంబర్ 27 ( ప్రజాజ్యోతి) అడ్డాకుల మండల కేంద్రంలోని బీ.సీ కాలనీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. బి.సి కాలనీలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. డ్రైనేజీలు, సిసి రోడ్లు పై గుంతలు ఏం చేస్తున్నారు.హా వీధిలైట్లు వెలగడం లేదు . సర్పంచుల పదవి కాలం పూర్తయి రెండు సంవత్సరాలు గడవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామపంచాయతీలు నిధులు లేమితో అభివృద్ధికి నోచుకోవడం లేదు. బీసీ కాలనీలో వీధిలైట్లు వెలగడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రిపూట విష సర్పాలుహాఇండ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మురుగునీరు ఇండ్ల మధ్యలో నిలిచిపోవడంతో దుర్వాసన వస్తుందనిహా దీంతో అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీసీ కాలనీలో వీధిలైట్లు, ఏర్పాటు చేయాలని, మురుగునీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



దేవరకద్ర సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కనకదుర్గ దివ్య క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా6 రోజు శనివారం కనకదుర్గ దివ్య క్షేత్రంలో లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల పరిధిలోని కనకదుర్గ దివ్య క్షేత్రంలో అమ్మవారికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మ ఆటలు ఆడారు. భక్తుల సందడితో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27: గద్వాల జిల్లా కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య ఉద్యమంలో,తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ భావి తరాలు బాపూజీ సేవలు మరువలేనివి.కొండా బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహానీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్,అజిత్, నాయబ్ తాసిల్దార్, నాగేష్ మరియు కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి




మల్దకల్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం వర్షం తక్కువ కావడంతో భక్తుల సంఖ్య పెరిగింది. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసి పూజలు నిర్వహించి భక్తులకు అందజేశారు. ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు బాబురావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత పరిష్కారం కోసం కాలువ మంజూరు

నిలిచిన నీళ్లను తొలగిస్తున్న సిబ్బంది
త్వరలో కాలువ నిర్మాణం



కొల్లాపూర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి. ొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని ఉన్న 5వ వార్డు వాసవి ఫంక్షన్ హాల్ వెనక వర్షాలకు నీరు నిలిచి సైడు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. 5వ వార్డులో సైడు కాలువ లేక సమస్య ఉన్నదని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ పాష .తక్షణమే మున్సిపల్ కమిషనర్ దృష్టికి వార్డులో ఉన్న సమస్యను తెలియపరిచారు. మున్సిపల్ కమిషనర్ తక్షణమే సిబ్బందిచే ఐదో వార్డులో ఇండ్ల దగ్గర నిలిచిన నీళ్ల సమస్యను పరిష్కరించారు. ఐదో వార్డులో సైడ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది త్వరలోనే కాలువ పనులను చేపడతామని మాట్లాడారు. వాసవి ఫంక్షన్ హాల్ వెనుక వార్డులో ఉన్న ప్రజలు ప్రభుత్వాన్ని కోరగా. వర్షపు నీటి వలన ఏలాంటి ఇబ్బంది ప్రజలకు కలగకుండా శాశ్వత పరిష్కారం కోసం కాలువ మంజూరు అయిందని. త్వరలో కాలువ నిర్మాణం చేపడుతామని ప్రజలకు హామీ ఇచ్చారు ఖాదర్ పాషా ప్రకటన ద్వారా తెలిపారు.

# రిజర్వేషన్ల వెలువడితో గ్రామాలలో ఎన్నికల సందడి

భీమదేవరపల్లి మండల ఎంపీపీ జడ్పిటిసి బీసీ మహిళలకు దక్కిన రిజర్వేషన్లు



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** గత 22 నెలలుగా సర్పంచ్ ,ఎంపీటీసీ, ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్ల కోసం ఆశావాహుల ఎదురుచూపులు ఎటికేలకు నెరవేరాయి. రిజర్వేషన్లు వెలుగడడంతో ఆశావాహుల్లో ఎన్నికల సందడి నెలకొన్నది భీమదేవరపల్లి మండలంలో సర్పంచి స్థానాలు చంటయ్యపల్లి ఎస్టి మహిళ, వీరభద్ర నగర్ ఎస్టీ జనరల్, గట్ల నర్సింగాపూర్ ఎస్సీ మహిళ, కొత్తకొండ ఎస్సీ జనరల్, కొత్తపల్లి ఎస్సీ జనరల్, రాంనగర్ ఎస్సీ జనరల్, వంగర ఎస్సీ మహిళ, భీమదేవరపల్లి బీసీ జనరల్, బొల్లంపల్లి బీసీ మహిళ, ధర్మారం బీసీ జనరల్, ఎర్రబెల్లి బీసీ జనరల్, కొప్పూర్ బీసీ జనరల్, మల్లారం బిసి జనరల్, మాణిక్యపూరు బీసీ మహిళ, ముల్కనూర్ బీసీ మహిళ, రసూల్ పల్లి బీసీ జనరల్, రత్నగిరి బీసీ మహిళ, సాయి నగర్ బీసీ మహిళ, గాంధీనగర్ జనరల్, గొల్లపల్లి జనరల్, ముస్తాపూర్ జనరల్, ముత్తారం జనరల్ మహిళ, రంగయ్యపల్లి జనరల్ మహిళ, వీర్లగడ్డ తండా జనరల్ మహిళ, విశ్వనాథ కాలనీ జనరల్ 25 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఎంపీటీసీలు 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వాటి రిజర్వేషన్ల వివరాలు ఎర్రబెల్లి ఎస్టీ జనరల్, నటనరసింగాపూర్ ఎస్సీ మహిళ, ముల్కనూర్ -2 ఎస్సీ జనరల్, వంగర ఎస్సీ జనరల్, భీమదేవరపల్లి బిసి జనరల్, కొత్తకొండ బీసీ జనరల్, కొత్తపెల్లి బీసీ మహిళ, మాణికాపూర్ బీసీ మహిళ, ముల్కనూరు-1 బీసీ మహిళ, రత్నగిరి బీసీ జనరల్, కొప్పూరు జనరల్, మల్లారం జనరల్, ముస్తాపూర్ జనరల్ మహిళ, రంగయ్యపల్లి జనరల్ మహిళ రిజర్వేషన్లు ఖరారు కాగా జడ్పిటిసి గాను బీసీ మహిళ, ఎంపీపీ బీసీ మహిళ రిజర్వేషన్ ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు



**వరంగల్ తూర్పు, సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల కేంద్రం హనుమాన్ విగ్రహం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి మేరుగు అశోక్,చెన్నూరి దేవేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం మేరుగు అశోక్ అధ్యక్షతన జరగగా అయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్న నాయకుడుతెలంగాణ సాధనకు కృషి చేసిన తెలంగాణ జాతి పీత బాపూజీ విగ్రహంనుఖిల వరంగల్ మండల కేంద్రంలోఏర్పాటు చెయ్యడానికి జిల్లా పద్మ శాలి నాయకులు, ప్రజా ప్రతి నిధులు సహకారం చెయ్యాలని కోరారు,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్, గుండేటి నరేందర్,జిల్లా కోఆర్డినేటర్ వోడ్నాల నరేందర్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేశారు, ఈ సందర్బంగా వారి త్యాగాలను కొనియాడారు, విగ్రహ ప్రతిష్ట కు సహాయం చేస్తామని తెలియ చేశారు. ఈ సందర్భంగా అరటిపండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గోరంటల రాజు, బైరి శ్యామ్,యువజన అధ్యక్షులు బేతి అశోక్, %జ్వూ% మెంబెర్స్ తాళ్ల సమ్మన్న, రాజగోవిందు, ఆడెపు వెంకటేష్,డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు గడ్డం రవి,కోడం ప్రతాప్, వెంగళదాస్ రాజేంద్ర ప్రసాద్, సామల నిరంజన్,పిట్ట రాజేంద్ర ప్రసాద్, శివ కుమార్, కూడికలా సుధాకర్, మాచర్ల కిషన్,మాచర్ల దినదాయల్, మాచర్ల రవీందర్, ఆడెపు బిక్షపతి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారికి కుంకుమార్చన

– 6వ రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో



**నర్సంపేట, సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి :** నర్సంపేట 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి, 6వ రోజు లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు, వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మౌనిక, కొలువుల, పద్మ, హన్మకొండ కళ్యాణి,ఆరేపల్లి వైదూర్యం, బోళ్ల సుమలత, చెన్నారపు నీరజ, తవటం వెన్నెల,ఆరపెల్లి అంజలి, కోళ్ల పద్మ, గద్దె కోటేశ్వరి, హన్మకొండ మరియా, లక్క మౌనిక, మామిడాల అనూష, మిడిదొడ్డి రాధా, గొడిశాల లత, రాళ్ల బండి త్రివేణి, రాళ్లబండి సరోజ, దేవండ్ల అంజమ్మ, వంగాల కరుణ, కోరే సునీత, ఆవుల విజయ,లక్క శ్రీలత, రణం రజిత,గ్రీష్మ, ఆవుల రమాదేవి,ఎడ్ల సుమిత్ర, కందిమల్ల గౌతమి, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజిత, అన్నబోయిన సంధ్య, కప్పు సుమలత, దేగల ప్రియాంక,పిట్ల రమణమ్మ, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

## అమీనాబాద్ ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం71వ మహాసభ



**చెన్నారావుపేట సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** అమీనాబాద్ ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం 71వ వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మురారి రవి అధ్యక్షతన నిర్వహించాడు గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ సంఘంలో ఉన్నటువంటి సభ్యులు అందరూ ఈ కేవైసీ చేసుకోవాలి ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ఫోటో, పట్టా పాస్ బుక్ లేనివారు పహాని ద్వారా చేసుకోవాలని అన్నారు చేసుకోని ఎడల వారి యొక్క సభ్యత్వం రద్దు అవుతుంది అన్నారు దీర్ఘకాలిక రుణాలు ఉన్నటువంటి రైతులు 40 శాతం తీసేసి తీసుకుంటామన్నారు సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య , డైరెక్టర్లు మల్లాడి వీరారెడ్డి , దొంత రబోయిన కొమ్మాల, భుక్య హుస్సేన్ , గడ్డల స్వరూప మల్లయ్య , బండి స్వరూప మల్లయ్య అనుముల ఏకాంతం మాదారపు నరసయ్య సంఘ సిబ్బంది సీఈవో పులి రమేష్ స్టాఫ్ అసిస్టెంట్ నార్లపురపు ఎల్లయ్య పరికి అశోక్ , సేల్స్ మాన్ కుళ్ళ ప్రవీణ్ కుమార్ , సంఘ సభ్యులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన





**హనుమకొండ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడిగా, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు హనుమకొండ కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ–"ఆచార్య బాపూజీ తన జీవితం అంతా సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, తెలంగాణ హక్కుల సాధనకు అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం ఈనాటి తరానికి స్ఫూర్తిదాయకం. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అందరం ఆయన ఆలోచనలను అనుసరించాలి" అని అన్నారు.అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ–"బాపూజీ గారి ఆచరణ, త్యాగం, నిస్వార్థ ప్రజాసేవ ప్రస్తుత తరానికి ఆదర్శం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది" అన్నారు.కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ – "బాపూజీ సాధారణ ప్రజల కోసం, ముఖ్యంగా బీసీలు, కూలీలు, కర్షకుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఆయన వారసత్వం తెలంగాణలో శాశ్వతంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు, పద్మశాలి సంఘ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసి బాపూజీ గారి సేవలను స్మరించుకుని, ఆయన స్ఫూర్తిని అనుసరించడానికి సంకల్ప బద్ధులమయ్యారు.

# ఆడబిడ్డల పెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్







**హన్మకొండ 27 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న కూడా సంక్షేమ పథకాలు అమలులో జాప్యం లేదు వ్యక్తిని వ్యవస్థను చూసి కాదు అభివృద్ధిని చూసి ఆదరించండి.రాజకీయ లబ్ధి కోసం పేద ప్రజలను అస్త్రంగా మలుచు కుంటున్న ప్రతిపక్ష నాయకులు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు విశ్వసించి గెలిపించిన రోజు నుంచే ప్రజల్లోనే ఉంటూ, సమస్యలను వింటూ, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి రాజీ పడటం లేదని,పేదల కోసం, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు కృషి చేస్తోందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు 33 మందికి రూ. 33,03,828 (ముప్పై మూడు లక్షల మూడు వేల ఎనిమిది వండ్ల ఇరువై ఎనిమిది రూపాయల) విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 5 చెక్కులు 1.75 (ఒక లక్ష డెభై ఐదు వేల) రూపాయల విలువ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..పేదల పెళ్లిళ్ల భారం తగ్గించడానికి కల్యాణలక్ష్మి – షాదీ ముబారక్ పథకాలు ఆశీర్వాదం అవుతున్నాయి. వైద్య అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ ప్రాణరక్షకంగా నిలుస్తోంది. సొంత ఇల్లు లేని వారి ఇల్లు లేని నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇల్లు'తో స్వంత గృహం కల నెరవేరుతోంది. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకే నిదర్శనం అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రజల సమస్యలు కనబడవు. చేసే పని ఒక్కటే అబద్ధపు ప్రచారం. ప్రజల మనసులో అనుమానాలు కలిగించడం.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టతరంగా ఉన్నా, సంక్షేమ పథకాల కోసం ఒక్క రూపాయి కూడా తగ్గించలేదు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పని చేసుకుంటున్నాయి. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన లక్ష్యమన్న ఎమ్మెల్యే నాగరాజు.ఈ కార్యక్రమంలో వరంగల్ మండల ఎమ్మార్వో శ్రీకాంత్, ఆర్ఐ దినాకర్, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణకర్, సుధాకర్‌తో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన దామెర మండల జీపివోలు



**దామెర, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండల గ్రామ పాలన అధికారులు శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం పరకాల క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యేను జిపిఓలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జీపివో లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉంటూ ప్రజలతో మమేకమై మంచి సేవలు అందించి మన్ననలు పొందాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. దామెర తాహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంపత్, దామెర జిపిఓ సురేష్, లేదెళ్ల జిపిఓ భీష్మ , ఒగ్లాపూర్ జిపిఓ హరిప్రసాద్, కోగిల్వాయి జిపిఓ రాజయ్య, పసరుగొండ జిపిఓ సంతోష్, పులుకుర్తి జిపిఓ ప్రశాంత్, ఊరుగొండ జి పి ఓ విజేందర్, ముస్త్యాలపల్లి జిపిఓ చంద్రమోహన్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్


– కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డ ఎమ్మార్పీఎస్ మండల్ కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన మంత్రి వారి అనుచరులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించకపోవడం ఘోర అవమానమని మండిపడ్డారు. మంత్రికి స్వాగతం పలికేందుకు, ఫ్లెక్సీలు కట్టేందుకు టపాసులు పేల్చేందుకు ఖర్చుపెట్టిన కాంగ్రెస్ నాయకులకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించేందుకు 300 రూపాయలు కూడా దొరకలేదా ఇది ఎంత బాధాకరమో ప్రజలే చూడాలని అన్నారు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ఆధారంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యేగా, ఆ తరువాత మంత్రిగా ఎదిగారు కానీ ఆ రాజ్యాంగ నిర్మాతకు గౌరవం ఇవ్వకుండా అవమానించడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టింది అని తెలిపారు బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేయక విస్మరించడం చరిత్రలో మర్చిపోలేని మచ్చ అని వాక్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొంకూరి కార్తీక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరపు వంశీ మాదిగ, దామెర గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు రాజు మాదిగ, చింతలపల్లి ఎమ్మార్పీఎస్ సంయుక్త కార్యదర్శి మైస ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితర ఎమ్మార్పీఎస్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రులు 10 రోజులు వచ్చాయి

పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్య మంత్రి సతీమణి నందిని భట్టి విక్రమార్క







**హన్మకొండ 27 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం? 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్థకులు అమ్మవారిని భువనేశ్వరీ మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భువనేశ్వరీ మాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి శబ్దన్య తిథి లక్షణే అని శాస్త్రం కాబట్టి ఈ సారి నవరాత్రులు 10 రోజులు వచ్చాయి. అమ్మవారిని ఐదవ రోజు లలితా మహాత్రిపుర సుందరిగా అలంకరించారు. తరువాత ఆరవ రోజు భవానీ మాతగా అలంకరిస్తాము కానీ ఈ సారి 10 రోజులు నవరాత్రులు వచ్చాయి. కాబట్టి అమ్మవారి యొక్క మరియొక్క స్వరూపమైన భువనేశ్వరీ సకల భువనములకు అధిష్టాత్రి ఆ భువనేశ్వరీ కాబట్టి ఈ రోజు భువనేశ్వరిగా అమ్మవారిని అలంకరించి పూతారాధనలు జరుపడం జరిగినది. ఈ భువనేశ్వరీ మాత అనుగ్రహం వలన అమ్మవారిని ఈ భువనేశ్వరీ రూపంలో ఆరాధించడం వలన సకల భువనములను ఆరాధించిన పుణ్యం కలుగుతుంది, సకలైశ్వరాలు మనకు కలుగుతాయి. సర్వప్రపంచ నిర్మాత్రి ఆవిడ. కాబట్టి సమస్తమైన ప్రపంచలో ఈ భువనేశ్వరీ భక్తులకు ఎక్కడా ఏ లోటు లేకుండా చేస్తుంది. ఈ రోజు అమ్మవారికి గంధోత్సవం నిర్వహించారు. "గంధవతీ వృథివీ" అని పృథ్వీ తత్వం గంధానికి ఈ గంధోత్సవాన్ని అమ్మవారికి మనం జరుపడం వలన అమ్మవారి భక్తులకు భూములు, వ్యవసాయక భూములు, గృహాలు, సమస్తమైనభూ సంబంధమైన ఆస్తిపాస్తులు సమకూరుతాయి. భూసంబంధిత చికాకులు తొలగిపోతాయి. సాయంకాలం సాలభంజిక సేవ నిర్వహించారు. అమ్మవారు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి 18 మెట్లపై ఒక్కొక్క శక్తి అమ్మవారిని ప్రశ్నిస్తూంటే వాటికి అమ్మవారు సమాధానం చెప్తూ ఒకొక్క మెట్టు అధిరోహిస్తూ సమస్త బ్రహ్మాండాన్ని అధిరోహించింది. ఆ బ్రహ్మాండాన్ని అధిరోహించిన ఆ జగన్మాతను దర్శించడం వల్ల సకలైశ్వర్య సంపత్తి, సకల రోగ నివృత్తి రాజద్వారమునందు, రాజ కార్యములందు విజయప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు ఈ కార్యక్రమాలకు ఉభయదాతలుగా దొంతుల ప్రభాకర్ రెడ్డి-అనిత దంపతులు, నామిరెడ్డి విక్రమ్ రెడ్డి-చైతన్య దంపతులు కసిరెడ్డి సోమిరెడ్డి- కళావతి దంపతులు, మహేశ్వర్ రెడ్డి-గీతా దంపతులు వ్యవహరించారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తులకు ఎంతగానో అలరించాయి. భద్రకాళీ సేవాసమితివారు భక్తులకు జరిపిన అన్నదానం ప్రశంసాపాత్రమైంది. శనివారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర ఉపముఖ్యమంతి సతీమణి నందిని భట్టి విక్రమార్క తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన నందిని భట్టి విక్రమార్క ధర్మకర్త జారతి వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్ రామల సునీత కార్యనిర్వహణాధికారి,సహాయ కమీషనర్.

## మాధవనగర్‌లో దుర్గమ్మ మహా అన్నదానం కార్యక్రమం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఎల్లాయిగూడెం మాధవనగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రూపిక సుమన్ మరియు కమిటీ సభ్యులు మహా అన్నదానం కార్యక్రమం చేపట్టినారు.దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా చూడాలని గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు దుర్గమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్.అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జల్లే బాలకృష్ణ..వర్కింగ్ ప్రెసిడెంట్ సౌరపు సాంబరాజు క్యాషియర్ సదిరం వినయ్ ఆర్గనైజర్ మంచాల హరీష్ ప్రచార కార్యదర్శి మంచాల ప్రసన్న కుమార్ మరియు కాలేపాక ఎల్లస్వామి మరియు కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం నాయకులు

– 42 శాతం బీసీ రిజర్వేషన్ జీవో విడుదల చేసిన ప్రజా ప్రభుత్వం..

**చెన్నారావుపేట సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం జీవో విడుదల చేసి ప్రకటించిన సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో వివేకానందుడి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లకు చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా నాయకురాలు బీసీ కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా పేల్చి సంబరాలు జరిపి హర్షం వ్యక్తం చేశారు.



## కామారెడ్డి సభలో ప్రజలకు ఇచ్చిన హామీనీ నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

– బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై హర్షము వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి :** తెలంగాణ బిసి సమాజం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వో నం 09 కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నదని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఉల్లెంగల నరసయ్య అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం అని చెప్పిన నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ని పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పౌరుషానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన నల్గొండ జిల్లా నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడం జిల్లా అదృష్టం అని అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా,



తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడారని, సమైక్రాస్త్రంలో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించలేక తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవిని రాజీనామా చేశానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయాని కి పేరు పెట్టడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపై ఆడిటోరియాన్ని కట్టిస్తామని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి రోజున సుమారు 2400 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటిసిలు ప్రారంభించుకోవడం సంతోషమని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులుప్రభుత్వంతో పాటు, ప్రైవేట్ లో ఉద్యోగాలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. తెలంగాణ చరిత్ర ఉ న్నంతవరకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనాభా ప్రతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించడమే కాకుండా ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చిందని, ఈ విషయంపై పలుసార్లు క్యాబినెట్ సమావేశంలో ఆలోచించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల కేంద్రం నుండి వచ్చే ఆరువేల కోట్ల రూపాయలు రాష్ట్రం నష్టపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి, పి డి హౌసింగ్ రాజ్ కుమార్, బి సి సంక్షేమ సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## నార్ముల్ డైరెక్టర్‌గా కర్నాటి జయశ్రీ

చిట్యాల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):



నల్లగొండ రంగారెడ్డి పాల ఉ త్పత్తిదారుల సహాయ సహకార సంఘం డైరెక్టర్ గా చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి జయశ్రీ ఉప్పల వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. నార్ముల్ డైరెక్టర్ పదవి కోసం శనివారం నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున జయశ్రీ పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరించి, నార్ముల్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మిట్ట గడుపుల



నవ్య- దేవేందర్ దంపతుల నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇల్లును శాసనసభ్యులు మందుల సామెల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్లు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి నిరుపేదకు అందిస్తామన్నారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గత 10 ఏండ్లలో తమ గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని ప్రజలు మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి మా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే సామెల్ కు లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

### పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

### కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు







కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శనివారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు పద్మశాలి సేవా సంఘం సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేడు యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమరి సత్తిబాబు, కందుల కోటేశ్వరరావు, మేదర లలిత, సంగిశెట్టి గోపాల్, కొంగర నరసింహారావు, నక్క చంద్రం, గోలి నాగరాజు, పిండిప్రోలు శ్రీను, చిట్టిప్రోలు గిరిప్రసాద్,గొర్రె రాజేష్, నరేష్, వీరభద్రం, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నం.. సామూహిక సీమంతం!

## 50మంది మహిళలకి చీర, సారెతో వేడుక

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతుల ఔదార్యానికి మహిళల హర్షం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,( ప్రజాజ్యోతి ): గర్భవతులైన ఆడపిల్లలకు పుట్టింటి వారు



జరిపే సాంప్రదాయ వేడుక సీమంతం. గర్భవతులు అంటే గర్భగుడిలో ఉన్న దేవతలతో సమానం అంటారు పెద్దలు... అలాంటి వారి దీవెనలు తమ కుటుంబానికి కావాలంటూ వినూత్నంగా ఆలోచించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), మాధవి దంపతులు దేవి శరన్నవరాత్రులు కొనసాగుతున్న శు భవేళ శనివారం పట్టణంలోని ఎస్ వి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాలకు చెందిన గర్భిణీలకు సామూహిక సీమంతం



కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల తన కుమారుడి వివాహం సందర్భంగా భారీ ఎత్తున ఫంక్షన్ ఏర్పాటు చేయాలని తలంచి, రైతుల కష్టాలను చూసి చలించి రెండు కోట్ల రూపాయలను రైతు సంక్షేమనిధి కి సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసిన విషయం విధితమే కాగా నూతన దంపతులైన తన కుమారుడు ప్రసన్నకుమార్,కోడలు వెన్నల కు మహిళల ఆశీర్వాదం కావాలని తలంచి సామూహిక సీమంతం కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఐసిడిఎస్ అధికారుల సమక్షంలో సాంప్రదాయ రీతిలో మహిళలకు సీమంతం కార్యక్రమం జరిపారు. అనంతరం సుమారు 2,000 మందికి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఎమ్మెల్యే దంపతులు చేపట్టిన వినూత్న సీమంతం కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి.ఎస్.పి.కె రాజశేఖర్ రాజులు మాట్లాడుతూ పేద ప్రజల కోసం చేపట్టే ఏ కార్యక్రమమైనా తన మార్క్ చూపేలా ఎమ్మెల్యే బిఎల్ఆర్ నిర్వహిస్తారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, మిర్యాలగూడ సిడిపిఓ రేఖల మమత, కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్ శాగం జయలక్ష్మి, గాయం రజిత,పలు మండలాల తహసిల్దార్లు,ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

అనంతగిరి, సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి: అనంతగిరి మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పాటించి వివిధ రకాల రంగురంగుల పూలతోటి బతుకమ్మలను





తయారు చేసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం వారు నవదుర్గల ఆకృతుల రూపంలో తయారు చేసిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి బతుకమ్మ పాటలను పాడుతూ లయబద్ధంగా నృత్యాలు చేసారు విద్యార్థులు తెలంగాణ వస్త్రధారణలతో సాంప్రదాయ బద్ధంగా ధరించి ప్రత్యేక ఆకర్షణలో పండగ వాతావరణాన్ని నెలకొల్పారు సుమారు 100 బతుకమ్మలకు పైగా తయారు చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్న ఈశ్వరయ్య మరియు యాజమాన్య ప్రతినిదులు జైపాల్ రెడ్డి, పాండురంగ ప్రసాద్, భూపతిరావు మరియు వివిధ విభాగాల అధిపతులు, బోధన,బోధనేతర సిబ్బంది, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కనకయ్య,ధర్మబిక్షం, నాగరాజు, హాఫీజ్ బేగం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరవ ప్రతీకలు

## ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, సెప్టెంబర్, 27,(ప్రజా జ్యోతి): పేదల ఆత్మగౌరవంతో బతకాలనే



ఆలోచనతో ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు. మండల పరిధిలోని సంగెం గ్రామంలో రూ.20 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి లబ్ధిదారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేద ప్రజల చిరకాల కోరిక ప్రతి దళిత, గిరిజన, బడుగు బలహీన, మైనారిటీల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉ ండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి డ్రైవర్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉ ంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కబెట్టే బాధ్యత ఆడబిడ్డ తీసుకుంటుందని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లోనే నేటికీ పేదవారు ఉంటున్నారని ఆయన అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్లవాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయ్యే పరిస్థితి వచ్చిందని వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పంచాయతీరాజ్ డిఈ లింగ నాయక్, ఏఈ మహేష్, హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, గ్రామ కార్యదర్శి శేఖర్,కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏషమల్ల వెంకన్న, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, సుంకరి జనార్ధన్,జిల్లా మహిళా కమిటీ జనరల్ సెక్రటరీ బండారు సావిత్రమ్మ, సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న,సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, సంకినేని రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా పరమేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



కోదాడ టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయా నగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఉ త్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, నయా నగర్ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కమ్మర్ పల్లి మండల కేంద్రంలో

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం కు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గఇంచార్జి సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకట రవి, బుచ్చన్న మరియు పద్మశాలి సంఘ నాయకులు తిరుపతి, హన్మంత్, డాక్టర్ హన్మంత్, సభ్యులు పాల్గొన్నారు.

## కొండా బాపుజికి ఘన నివాళి



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ ఓ%శీ% పద్మశాలి మొదటి సంఘం లో పద్మశాలి ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో జిందం మలేష్, శశిదర్, హ నుమాండ్లు, రమేష్ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘము ఘన నివాళి



**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.** ఓం పద్మశాలి విజయ సంఘం కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రం లో గల కొండాలక్ష్మను బాపుజి జయంతి సందర్భంగా ఆయన విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు హన్మంత్, ఉప అధ్యక్షులు సత్యనారాయణ, క్యాషియర్ హన్మంత్, సభ్యులు సత్యపాల్,అద్చర్ల రాజు, గణపతి రామ్, డాక్టర్ గణేష్,సభ్యులు పాల్గొన్నారు

## నిలకడగా వున్నా వర్షపు నీరు

- పాటించు కొని రైల్వే అధికారులు
- ఇబ్బందులో వాహన దార్లు





**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రం నుండి ఉప్లూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే వంతెన (నెంబర్ 702, కిలోమీటర్ రాయి 102 వద్ద) వర్షాకాలంలో వాహనదారులకు తలనొప్పిగా మారింది. వంతెన కింద వర్షపు నీరు కుంటలుగా మారి నిల్వ ఉండడంతో రెండు వైపులా వాహనాలు నిలిచిపోతున్నాయి. ఫలితంగా స్థానిక ప్రజలు తరచుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వంతెన ఇరువైపులా చెట్లు, పొదలు పుష్కలంగా పెరిగి రహదారి మరింత ఇరుకుగా మారింది. అదేవిధంగా రైల్వే లైన్ ఆనుకుని అనుమతి లేకుండా నిర్మాణాలు జరగడం కూడా ప్రజలలో ఆందోళనకు కారణమవుతోంది. రైల్వే హద్దు రాయికి దగ్గరగా గృహ నిర్మాణాలు జరిగి, కొన్ని ఇళ్లు కిరాయికి కూడా ఇవ్వబడ్డాయనే సమాచారం వెలువడుతోంది.స్థానికులు చెబుతున్న మేరకు రైల్వే లైన్ వేసే సమయంలో తొలగించని ఇళ్లు ఇప్పుడు పాములకు, పిచ్చి మొక్కలకు నిలయంగా మారాయి. ఈ పరిస్థితిని పట్టించుకోవడంలో రైల్వే అధికారులు విస్మరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు రైల్వే శాఖ తక్షణమే జోక్యం చేసుకుని వంతెన కింద నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని, రైల్వే హద్దుల వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ ఘనంగా జయంతి వేడుకలు





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 27. (ప్రజాజ్యోతి)** శనివారం జిల్లా కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చి ఎదురుగా గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ నిజాం నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించిన మహనీయ నేత అని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారని అని ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆయన చూపిన పోరాటపటిమ నేటితనానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, నాగరాజు, ఆజాద్, వినోద్, పవన్, జీవన్, శాంతయ్య, నరేష్, టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు షేర్ల రాములు, లక్ష్మి నర్సింలు, చాట్ల రాజేశ్వర్, సబ్బాని హరి, అవధూత నరేందర్ జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్యాధికారితో వైద్య శిబిరం

- ఎండి జనరల్ ఫిజీషియన్ శ్రీనివాస్
- సాధారణ వైద్య సేవలను మొదలు అసాధారణ వైద్య సేవలు వరకు







**భిక్కనూరు సెప్టెంబర్ 27( ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థనారీ స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్యాధికారి ఎం శ్రీనివాస్ ఆరోగ్య కేంద్రానికి వచ్చి 55 మంది రోగులను పరీక్షించి, అవసర మైన వారికి రక్త పరీక్షలతో పాటు, మందుల పంపిణీ చేశారు.అదేవిధంగా వైద్యాధికారి యామీమా ఆదేశాలతో రామేశ్వర్ పల్లి,కాచాపూర్, ఇస్సన్నపల్లి లో స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ తో పాటు అవసరమున్న వారికి రాపిడ్ టెస్ట్ నిర్వహణ కూడా చేశారు.వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ శిబిరాల నిర్వహణ జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమిత, ప్రశాంత్ ,పూజ ,ఏఎన్ఎంలు మాధవి, శ్యామల ,యశోద, మరియు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ క్యాంపులో నిర్వహణ విజయవంతంగా కొనసాగింది.

## బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన బిసి మహిళా కమిటీ

- ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి



**భిక్కనూరు, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ అధ్యక్షురాలు వినీత ఆధ్వర్యంలో..మహిళా కమిటీ సభ్యులు సమావేశమై, పట్టణంలోని నగరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ధూప దీప నైవేద్యాల సమర్పించారు.అదేవిధంగా తెలంగాణలోని ఆడపడుచులందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ..మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళ పైన ఉందని మన భాషను, మన యాసను, మన సంస్కృతిని కాపాడుకునే దిశగా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘము ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు ఆయన మాట్లాడుతూ...ఇప్పటివరకు కురిసిన వర్షాలతో రాష్ట్రమంతా నిండుకుండలా మారిందని, ఇకనైనా వరణ దేవుడు కరుణించి, వర్షాలు తగ్గుముఖం పడితే, ఇప్పటివరకు జరిగిన ఆస్తి, పంట నష్టాలను అదేవిధంగా తెగిపోయిన రోడ్లు, కుంటలు, చెరువులు మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వా ఉన్నతాధికారులకు మనవి చేశారు.ఇప్పుడు జరిగిన పంట నష్టంతో రైతులు విలవిల్లాడిపోతున్నారు.రానున్న యాసంగి పంటల తో అయినా రైతు కలలో హర్షం చూడాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వినీత, ఉపాధ్యక్షురాలు లావణ్య, కార్యదర్శి యమునా, సహాయ కార్యదర్శి శ్యామల, మండల అధ్యక్షురాలు నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**బాన్సువాడ ఆర్ సి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాన్సువాడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులుఅర్పించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అచ్చగట్ల జీవన్ మాట్లాడుతూ, ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీఅని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన జీవితం ధైర్యం, ధర్మం, త్యాగం,సేవలకు ప్రతీక అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి చిరస్మర ణీయమని అన్నారు .మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మాట్లాడుతూ, పద్మశాలి ముద్దుబిడ్డగా పేరుగాంచిన కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రం కోసం మంత్రి పదవిని త్యజించి ప్రజా ప్రయోజనాల కోసం అహర్నిశలు పోరాడారన్నారు.ఆయన ప్రతి తెలంగాణవాడికి స్ఫూర్తి ప్రదాత,ఆదర్శప్రాయ నాయకు డు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడ శ్రీనివాస్,అల్లియోగి, జంగం రాజు, మంగాజి క్రాంతి, కుంట్ల కాశీనాథ్, బుజ్జి రమేష్,అంజయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ
- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 27.(ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ , కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయులు అని, మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను సైతం దానం చేసి, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఐదు దశాబ్దాల పాటు అలుపెరగని కృషి చేసిన దేశసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆలోచనలు, త్యాగం, ప్రజాసేవకు అంకితభావం అందరికీ ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలి, సమాజానికి ఉపయోగపడే మార్గంలో నడవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, ఆర్ఐలు నవీన్, కృష్ణ, డిపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

కాలభైరవ స్వామిని

## దర్శించుకున్న హైకోర్టు జడ్జి

- ఎన్ నర్సింగరావు



**రామారెడ్డి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని శనివారం హైకోర్టు జడ్జి ఎన్ నరసింగరావు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, తదుపరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు శాలువాతో సన్మానించి, స్వామి వారి జ్ఞాపక, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జడ్జి లు సిహెచ్. వి ఆర్. ఆర్. వరప్రసాద్, సుధాకర్, ఆలయ ఈవో ప్రభు రాంచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సిబ్బంది నాగరాజు, భరత్, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ జీవో నెంబర్ 9 ద్వారా రిజర్వేషన్ కల్పించినందుకు బీర్కూరు మండలంలో కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కాంత్ రెడ్డి మండల అధ్యక్షులు బోయిని శంకర్ లింగాయత్ జిల్లా అధ్యక్షులు బసవరాజ్ పటేల్ ఎక్స్ ఎంపీపీ రఘు ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు ఎక్స్ ఎంపిటిసి సందీప్ మియాపూర్ శశికాంత్ ,సొసైటీ చైర్మన్ ఇంగు రాములు, రాచప్ప పటేల్, కోరి మే రఘు ,కిరణ్ ,రఫీ, మన్నన్, ఆరిఫ్ , మొగులుగొండ ,లక్ష్మీనారాయణ ,మల్లాపురం సాయిలు గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాలును అభినందించిన

## హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 27. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింహారావు అభినందించి,సన్మానించడం జరిగింది. 18 సంవత్సరాల నుండి ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం,తలసేమియా వ్యాధితో బాధడుతున్న చిన్నారుల కోసం రెండు సంవత్సరాలలో ఐదువేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం,వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను అభినందించి,సన్మానించడం జరిగింది. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ హెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి నాగరాణి, సూపర్ఇండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి లకు డాక్టర్ బాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలకు కాపాడడానికి మరింతగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య పేడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సంయుక్తంగా కృషి చేస్తామని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న రక్తదాతలకు,సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు సంఘాల నివాళులు





**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం లోని పలు గ్రామాల పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో లో శనివారం రోజున కొండా లక్ష్మను బాపూజీ జయంతి సందర్భంగా అయన విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉప్లూర్, కమ్మర్ పల్లి, కొనసాంద్రం పద్మశాలి నాయ కులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) :**కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజానాయకుడని, ఆయన ఆత్మనిబద్ధత, ప్రజాసేవా తపన ఈ తరం ప్రజలకు స్ఫూర్తి ప్రదాతని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాట యోధుడు, తెలంగాణ ఉద్యమ అగ్రనాయకుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలో సిరిసిల్ల రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన త్యాగస్ఫూర్తి, తెలంగాణ ఉద్యమానికి చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్స్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఖరారు.. అభ్యర్థుల చూపు స్థానిక ఎన్నికల వైపు..

- కొండపాక ఎంపీపీ జనరల్ - జడ్పీటిసి జనరల్ మహిళ

**కొండపాక సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలకు వేడి ఎక్కిపోతోంది. తాజాగా ప్రభుత్వం రిజర్వేషన్ల ఖరారు చేయడంతో గ్రామాలు, మండలాలు, జెడ్పీలలో అభ్యర్థుల కసరత్తులు ముమ్మరమయ్యాయి. ఎక్కడ ఏ వర్గానికి ఛాన్స్ వచ్చిందోనని లెక్కలు వేసుకుంటూ, ఆశావహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ముందడుగు వేస్తున్నారు.గ్రామ పంచాయతీల నుంచి జెడ్పీ చైర్మన్ వరకూ రాజకీయ రంగంలో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. సాధారణ వర్గానికి అనుకున్న పదవి ఎస్సీ, బీసీ లేదా మహిళల రిజర్వేషన్ కిందకి వెళ్లడంతో కొంతమంది నేతల కలలు దెబ్బతిన్నా, మరికొందరికి కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో గల్లీమీటింగులు, బంధుమిత్రుల మధ్య చర్చలు మొదలయ్యాయి. కొండపాక మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీలకు శనివారం నాడు రిజర్వేషన్లు ఖరారు చేశారు. సర్పంచ్ రిజర్వేషన్లు...... 1.అంకిరెడ్డిపల్లి 2.మర్పడగా ఎస్సీ జనరల్ కు కేటాయించగా3సిరిసనగండ్ల ఎస్సీ మహిళకు కేటాయించారు4 బందారం 5ఖమ్మం పల్లి 6తిమ్మారెడ్డిపల్లి బీసీ జనరల్ కు కేటాయించగా 7.దమ్మకపల్లి 8.గిరాయిపల్లి 9.కొండపాక బీసీ మహిళలకు కేటాయించారు 10.దర్గా 11.దుద్దెడ12. విశ్వనాథ్ పల్లి గ్రామాలను జనరల్ మహిళలకు కేటాయించగా 13రాంపల్లి 14జప్తి నాచారం15. వెలికట్ట గ్రామాలను జనరల్ గా కేటాయించారు.

**ఎంపీటీసీ స్థానాలు**

అంకిరెడ్డిపల్లి బీసీ జనరల్ .దుద్దెడ 1బీసీ జనరల్ .దుద్దెడ 2జనరల్ మహిళ .ఖమ్మం పల్లి బీసీ మహిళ .కొండపాక 1జనరల్ .కొండపాక:గా2.జనరల్ .మర్పడగా జనరల్ మహిళ .సిరిసినగండ్ల ఎస్సీ జనరల్ .తిమ్మారెడ్డిపల్లి బీసీ మహిళ .వెలికట్ట ఎస్సీ మహిళ లకు కేటాయించారు. పార్టీ టికెట్ పొందడమే కాకుండా, రిజర్వేషన్ లెక్కల ప్రకారం వర్గాల మద్దతు కూడగట్టుకోవాలని అభ్యర్థులు ప్రయత్నాలు పెంచుతున్నారు. కొందరు ఇప్పటికే ఇంటింటికీ తిరుగుతూ తమ పక్షాన వాతావరణం సృష్టించుకుంటుండగా, ఇంకొందరు పెద్దలతో భేటీలు చేసుకుంటూ బలమైన లాబీయింగ్ చేస్తున్నారు. మొత్తానికి రాబోయే ఎన్నికలలో ఎవరు గెలుస్తారు అన్నది వేరే విషయం, కానీ రిజర్వేషన్ల ఖరారుతో రాజకీయ రంగంలో వేడి మరింత పెరిగిపోయింది. గ్రామసభల నుంచి జిల్లా స్థాయివరకూ అభ్యర్థుల చూపు ఇప్పుడు కేవలం ఎన్నికలపైనే కేంద్రీకృతమైంది.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్



**సిద్దిపేట, సెప్టెంబర్ 27 , (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాట యోధుడు, ప్రజాహిత స్ఫూర్తి ప్రదాత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్. కుషాల్కర్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బాపూజీ సేవలను స్మరించుకుంటూ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు బాపూజీ అని అన్నారు . బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ తొలి ఉద్యమకారుడని, దేశ స్వాతంత్యోద్యమంలో పాల్గొని, ఆ విలువలను జీవితాంతం కాపాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రతి దశలోనూ స్ఫూర్తిగా నిలిచారన్నారు . ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ మొగిలి, సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, వెంకటేశ్వరరావు, ఎస్బి ఎస్ఐలు మహేష్, బాలకృష్ణ, ఎస్బి ఏఎస్ఐ పద్మారావు ,కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు.ా

# ఘనంగా సద్దుల బతుకమ్మ



**కొండపాక సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :** తెలంగాణ సాంప్రదాయ పండుగలలో ముఖ్యమైన సద్దుల బతుకమ్మ శనివారం మండల కేంద్రమైన కొండపాకతోపాటు ధమ్మక్కపల్లిలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ ఉండగా ఈ గ్రామాలలో మాత్రం ఏడవ రోజును సత్తుల బతుకమ్మగా నిర్వహిస్తారు స్థానిక చెరువు వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించి ఎలాంటి చోటు చేసుకోకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేశారు గ్రామీణ ప్రాంతాల్లో ఆడబిడ్డలు, మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇంటింటి వద్ద పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను కూడలిలా వద్ద వుంచి బతుకమ్మలు ఆడారు, సద్దులతో, వంట వండిన ప్రసాదాలతో పంచిపెట్టుకున్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించారు.

### అమ్మ భవాని దీక్షలో యూవ భక్త బృంద

# 15 సంవత్సరాలు విగ్రహ స్థాపన



**కల్హే ర్. 27.సెప్టెంబర్. ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్. మండలం మార్డి గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు అలంకరణలో భాగంగా ఆయాత్రి అమ్మవారి రూపంలో 5 తలల ఆకారంలో ఈరోజు దర్శనం ఇవ్వడం జరిగింది దీక్షాపరులు నియమనిష్టలతో రోజుకో అలంకరణ రూపంలో చక్కగా అలంకరిస్తున్నారు గ్రామంలో బోనాలు నిర్వహించడం జరిగింది భక్తులు అశేషంగా హాజరై అమ్మవారిని దర్శించుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పెద్దలు పాల్గొని దిగ్విజయం చేస్తున్నారు అందరికీ భవానీ యూత్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## దుద్దెడలో కొండా లక్ష్మణ్

# బాపూజీ 110వ జయంతి వేడుకలు



**కొండపాక, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మార్కండేయ పద్మశాలి సమాజం అధ్యక్షులు బొజ్జ నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, సమాజ నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొజ్జ నరేందర్ మాట్లాడుతూ%ా% "తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయాలు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నో ప్రజాప్రయోజనాలు సాధించిపెట్టారు. ఆయన ఆశయాల సాధనలో మనందరం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, మాజీ ఎంపిటిసి గురజాడ బాలాజీ, పిల్లి నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, దుద్దెడ పద్మశాలి సమాజం ప్రధాన కార్యదర్శి వైద్యుల రామచంద్రం, నాయకులు వడ్లకొండ శ్రీనివాస్, బింగి భాస్కర్, వడ్లకొండ శ్రీహరి, అనిల్, నందకుమార్, గోనే శ్రీనివాస్, తాళ్ల రాధాకృష్ణ, తాళ్ల నాగరాజు, బింగి శ్రీనివాస్, బింగి వేణు, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులు

- శ్రీ మహాలక్ష్మి దేవిగా పూజ లందుకున్న దుర్గామాత
- అమ్మ వారి సేవలో మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు



**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27 :** కొల్చారం మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రంగు రంగులు గా మండపాలలో విద్యుత్తు దీపాల అలంకరణల మధ్య అమ్మవారు ఐదవ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో విశేష పూజలు అందుకుని. భక్తులకు దర్శనం ఇచ్చారు. పోతం శెట్టి పల్లిలో ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారికి ఐదవ రోజు మాజీ సర్పంచ్ గడ్డమిది నాగరాణి నర్సిములు, మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్య సిద్దిరాములు ఇరువురు దంపతులు వేద పండితులు కోలా చల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య వైబవంగా పూజ నిర్వహించారు. ఇరువురి దంపతులను మండప నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజేష్, నర్సిములు, అంజగౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక పి హెచ్ సిని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**కొండపాక,సెప్టెంబరు 27.. ప్రజా జ్యోతి..** కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మికంగా సందర్శించి "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా పిఎచ్ సి లో చేస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోనీ 85 మందికి పైగా మహిళలకు వైద్యం అందించామని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ప్రత్యేకమైన వైద్య నిపులనచే జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, ఆప్తాల లిస్ట్, దంత వైద్యులు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధుల, మానసిక వైద్య నిపుణులు ద్వారా 14 రకాల ఆరోగ్య సేవలు అందిస్తారనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల ఏఎన్ఎం ఆశాలు మహిళలను ఈ కార్యక్రమానికి వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే జిల్లా మొత్తం పిఎచ్సిలలో అక్టోబర్ 2 వరకు నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మీ ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రణాళికాబద్ధంగా పటాన్ చెరు డివిజన్ అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రెండు కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ప్రభుత్వ సహకారం.. ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్‌లో ప్రమాదకర గుంతతో జాగ్రత్త..!



**సిర్గాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ నుంచి గౌడ్గామ వెళ్లే రహదారి కల్వర్ట్ మధ్యలో ఏర్పడిన గుంత కారణంగా వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహన దారుడు గుంత గమనించక అదుపుతప్పి పడ్డాడు. ఎలాంటి ప్రాణ హాని జరుగులేదు. ఈ దారిగుండా రోజు వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ హెచ్చరిక బోర్డు లేకపోవడంతో అటుగా వెళ్తున్న జర్నలిస్టులు మౌలానా (మున్నా), నర్సిములు, రమేష్ గుంత చుట్టూ ముళ్లు వేసి తాత్కాలిక సూచికను ఏర్పాటు చేశారు. ఈ చర్యతో అధికారులకు వారి బాధ్యతను గుర్తు చేశారు. ఈ ప్రమాదకర గుంతపై అధికారులు వెంటనే స్పందించి, రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# శాస్త్రోక్తంగా దుర్గ హోమం.. తరలివచ్చిన భక్తులు



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 27, ( ప్రజా జ్యోతి ) :** దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సందర్భంగా అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శనివారం కబీర్ వద్ద సభ్యులు నెలకొల్పిన దుర్గామాత వద్ద దుర్గా హోమం, మహా పూర్ణాహుతి పూజలు వేద పండితులు మనోహర శర్మ మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, ఎస్.ఐ హరీష్ గౌడ్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత సభ్యులు వారిని శాలువతో సన్మానించారు. అమ్మవారి సన్నిధి వద్ద గ్రామస్థులు ఈరమైన నడిపి నర్సింలు, రెడ్డిపల్లి భాస్కర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగాల వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్స్ హరికృష్ణ, రాజిరెడ్డి,మహేష్, గ్రామస్తులు రెడ్డిపల్లి భూమిరెడ్డి, రెడ్డిపల్లి రామ్ రెడ్డి,ఆరుగొండ జయరాములు, రెడ్డిపల్లి బైరవరెడ్డి, రెడ్డిపల్లి నాగిరెడ్డి, రెడ్డిపల్లి భూపాల్ రెడ్డి, రెడ్డిపల్లి నాగేందర్, రెడ్డి రెడ్డిపల్లి సంతోష్ రెడ్డి, లింగాల నరసింహారెడ్డి, కమ్మర్ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చిట్కుల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- స్వరాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడిన మహానేతకు




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 27 :**తెలంగాణ రాష్ట్ర స్థాపన కోసం నిరంతరం పోరాడి, తన రాజకీయ జీవితమంతా ప్రజల హక్కుల కోసం అంకితం చేసిన మహానేత, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎమ్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నీలం మధు, ఆయన ఆలోచనలే తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, రైతు సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడిన నేతగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణం పణంగా పెట్టిన మహావ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూజీ నిలిచారని గుర్తుచేశారు. ప్రజల పట్ల నిబద్ధత, నిజాయితీ, సత్యనిష్ఠ లక్షణాలు ఆయనలో ఎప్పటికీ సజీవంగా ఉంటాయని, అదే మార్గంలో తాను ముందుకు సాగుతానని నీలం మధు స్పష్టం చేశారు. బాపూజీ కలల తెలంగాణను నెరవేర్చడమే నిజమైన నివాళి అవుతుందని ఆయన అన్నారు.

# భక్తి మార్గంతోనే మనసు ప్రశాంతత

- రంగంపేట పీఠాధిపతి యతివర శ్రీ మాధవనంద స్వామి
- త్రిపుర సుందరీ దేవిగా మాత దర్శనం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27** వెంకటాపూర్ బి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద గల దుర్గ భవాని మాత లలిత త్రిపుర సుందరీ దేవి గా భక్తులకు దర్శనమిచ్చింది శనివారం రంగంపేట పీఠాధిపతి యతివర శ్రీ మాధవానంద స్వామి విచ్చేసి మండపంలో దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చి భక్తులకు ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ నంద స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు భక్తి మార్గంతోనే మనసు ప్రశాంతత ఉంటుందని ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు గోపాల్ చారి, గ్రామస్తులు వనజ శ్యాంసుందర్రావు నాయకోటి లింగం, మధుసూదన్ రెడ్డి, యాదగౌడ్, లింగం, ప్రభాకర్ గౌడ్ ,లక్ష్మణ్, కిషన్ ,శ్రీకాంత్ మధు, సురేష్ ,ప్రవీణ్ ,పాండు, వంశి వర్ధన్, నిఖిల్, గణేష్ ,శివ, సుచిత్, భక్తులు మహిళలు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## జీవన్గి గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డిఎస్పి




బషీరాబాద్ సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి : బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామం దగ్గర ఉధృతంగా ప్రవహిస్తున్న కాగ్నా నది ఇండ్లలోకి వెళ్ళిన వరద బాధితులను పరిసర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని సమీక్షలు చేసి సంబంధిత శాఖ అధికారులకు అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేసిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఇళ్లలోకి వరద నీరు వచ్చిన బాధితులకు తక్షణమే రేషన్ బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించడం ఈ సందర్భంలోఎమ్మెల్యే మాట్లాడుతూ జీవన్గి కాగ్ననదిలో వెలిసిన మాధవలింగేశ్వర దేవాలయం మునిగిపోవడం ఇంత ఎత్తులోఉన్న ఇండ్లలోకి వరద నీరు రావడం ఇంత భారీ వర్షం కురవడం వల్లనే వరద నీరు రావడం జరిగిందని అన్నారు. మహబూబ్నగర్ జిల్లా మాజీ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి కాగ్న నది ఒడ్డున 130 పశువుల షెడ్డు ఏర్పాటు చేయడం జరిగింది ఈ రెండు మూడు రోజుల భారీ వర్షాలు కురవడంతో ఆ షెడ్డు మొత్తం మునిగిపోవడం అక్కడ పశువులు కటేయడంతో అక్కడే ఇరుక్కునిపోయినాయి ఎన్ని చనిపోయినాయో ఎన్ని బ్రతికినయో తెలియని పరిస్థితి ఏర్పడింది ఇట్టి విషయాన్ని తెలుసుకుని అక్కడికి ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని పంపించడం జరిగింది భగవంతుని దయవల్ల అన్ని బ్రతకాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో తాండూర్ బాలకృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ బషీరాబాద్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెస్ వెంకటేష్ మహరాజ్, తహసిల్దార్ సాహిద బేగం, ఆర్ ఐ నాగార్జున రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మునిందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,వెంకట్ రెడ్డి, నాగయ్య సంగారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ జాప్యంపై హరితవనం కాలనీలో నిరసన




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) : మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని మరియు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ హరితవనం కాలనీ కమాన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ఈ క్రింది విషయాలను –ఫ్లైఓవర్ నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలినిర్మాణ పనులను వేగవంతం చేయడానికి మరియు వివిధ డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయం కొరకు ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలిఫ్లైఓవర్ పూర్తి చేయడానికి డెడ్ లైన్ విధించాలి ఫ్లైఓవర్ ఉపరితలం పై నిర్మాణాలను పూర్తి చేయడానికి ముందే ఫ్లైఓవర్ కి రెండు పక్కల సర్వీస్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ఫ్లైఓవర్ కి ఇరుపక్కల యూటర్న్లను క్రాస్ రోడ్డుకు దగ్గరలో ఏర్పాటు చేయాలి. అని డిమాండ్ చేయడమైనది. ఈ అలసత్వం ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమించుతామని హెచ్చరించడం అయినది. వర్షంలో కూడా ఇంత భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడం చూస్తుంటే ప్రజలు ఎంత విసిగిపోయారో అర్థం అవుతుందని. ప్రజల ఓర్పుని సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని హెచ్చరించడం అయినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాచుపల్లి వాసులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విజయలక్ష్మి సుబ్బారావు. బిజెపి నాయకులు సుబ్బారావు దాసి నాగరాజు రచ్చ చక్రధర్ కొండమ నాయుడు వివిధ కాలనీలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎంపి సహకారంతో కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి



సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) : ఓల్డ్ బోయినిపల్లి119వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తామని డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి తెలిపారు. కాలనీలో విద్యుత్ దీపాలు డ్రైనేజీ సమస్యలు, దేవాలయ నిర్మాణానికి ఎంపి ఈటెల రాజేందర్ తో చర్చించి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు హనుమాన్ నగర్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.సమస్యలు ఎంపి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించడానికి కృషి చేసేవిధంగా అధికారులను కోరడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడడారు.జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్స్ వింగ్ డిఈ స్వప్న, వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరిలతో ఫోన్‌లో మాట్లాడి కాలనీలో సమస్యలు పరిష్క రించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హర్జిత్ సింగ్, సందీప్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రాజు ముదిరాజ్, ఎగుర్ల మల్లేష్, బాలరాజు, శిరీష్, శ్రీధర్, ఎల్లేష్, కనకయ్య, మహేష్, మల్లేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉందాం సమస్యలు సాధించుకుందాం

**– టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జరిగిన ఎన్నికలలో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానెం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గడ్డం తదితరులు శనివారం ఎల్బీనగర్ లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కమిటీలలో కొత్తగా ఎన్నికైన సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యతను, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చి సంఘం ప్రతిష్టలను పెంచాలని ఆయన కోరారు. జిల్లా కమిటీలో ఎన్నికైన ఎల్బీ నగర్ నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పర్వతాలు నంబి ఎం. అశోక్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సలహాదారు ఎస్. కిరణ్, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రాంగణంలో షీ టీం పనితీరుపై ప్రయాణికులకు అవగాహన

**బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం : సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు**





పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణ కేంద్రంలోని బస్సు ప్రాంగణంలోని ప్రయాణికులకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు అలాగే స్థానిక ఎస్ఐ మోహన్ కృష్ణ, కళాబృందం ఇంచార్జి అశోక్, గ్రామ పెద్దలు తోపాటు పోలీసు సిబ్బంది సమక్షంలో శనివారం బస్సు ప్రాంగణంలో షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జి నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జి నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం–181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు బిసావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అధికారి కాదు లంచగొండి అధికారి!

- ఏసీబీ అధికారుల వలకు చిక్కిన ఎల్లంపేట్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్
- రూ.3.5 లక్షల లంచం తీసుకుంటుండగా అడ్డంగా దొరికిన రాధాకృష్ణారెడ్డి
- విచారణ అనంతరం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తాం
- హైదరాబాద్ రేంజ్ ఏసిబి డిఎస్పి గంగసాని శ్రీధర్ – టిపిఎస్ రాధాకృష్ణ రెడ్డి అసలు పోస్టింగ్ భూదాన్ పోచంపల్లి
- మేడ్చల్, ఎల్లంపేట్ మునిసిపాలిటీలకు ఇన్చార్జిగా రాధాకృష్ణారెడ్డి – అన్నీ మునిసిపాలిటీల్లోనూ అవినీతి తిమింగలంగానే పేరు





**"కొందరు ప్రభుత్వ అధికారుల తీరువల్ల పూర్తిగా ప్రభుత్వాధికార యంత్రాంగంపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. కొందరు లంచగొండి అధికారులు చేసే పనికి నిజాయితీగల అధికారులను సైతం ప్రజలు అదే కోణంలో చూస్తున్నారని చెప్పవచ్చు. కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అధికారులు ఉద్యోగం వచ్చాక లంచాలకు అలవాటు పడి సామాన్యులను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా పెద్ద మొత్తంలో లంచాలు అందుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే జీతం సరిపోదేమో అన్నంతగా కొందరు లంచగొండి అధికారులు అడ్డగోలుగా లంచాలు తీసుకుంటున్నారు. బెదిరింపులకు పాల్పడుతూ లంచం తీసుకుంటుండగా ఓ అవినీతి తిమింగలాన్ని హైదరాబాద్ రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు."**

మేడ్చల్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : బాధ్యత గల ఉద్యోగంలో ఉండి తప్పు జరిగిన చోట తప్పును సరిదిద్దేలా చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన అధికారులు లంచాల బాట పడుతున్నారు. చట్టానికి విరుద్ధంగా లంచాలను డిమాండ్ చేస్తూ తప్పుడు పనులకు సైతం బాధ్యత గల అధికారులు కొందరు వెన్నుముకగా నిలుస్తున్నారు. ఇలాంటి వ్యవహారంలోనే ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఇన్చార్జి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. హైదరాబాద్ రేంజ్ అవినీతి నిరోధక శాఖ డిఎస్పి గంగసాని శ్రీధర్ కథనం ప్రకారం.. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో ఉన్నటువంటి గంగస్థానన్ వెంచర్ యొక్క ప్రహరీ గోడలు కూల్చకుండా ఉండటానికి ఎల్లంపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి డెవలపర్స్ వద్ద నుండి రూ. ఐదు లక్షల లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రహరీ గోడలు, మెయిన్ గేట్ కూల్చివేస్తామని టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి బెదిరింపులకు పాల్పడ్డాడు. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారమే ముందుగా వెంచర్నిర్వాహకుల నుండి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి లక్ష రూపాయలను తీసుకున్నారు. మిగతా నాలుగు లక్షల రూపాయలు చెల్లించాలని ఒత్తిడి తేవడంతో బాధితులు ఏసీబిని ఆశ్రయించారు. తాజాగా శనివారం కొంపల్లిలోని టిపిఓ రాధాకృష్ణారెడ్డి ఇంటి వద్ద ఉన్న రాయ చాందిని మాల్ వద్దకు వెంచర్ నిర్వాహకులను డబ్బులు తీసుకొని రమ్మని చెప్పగా అక్కడికి వెళ్లి బాధితులు రూ.3.5 లక్షలను కారులో వచ్చిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డికి ఇచ్చారు. తీసుకున్న లంచం డబ్బులను రాధాకృష్ణారెడ్డి తన కారులోని ముందు ఉన్నటువంటి డాష్ బోర్డులో ఎడమ చేతితో పెట్టుకొని ఎల్లంపేట మున్సిపాలిటీకి చేరుకున్నారు. ట్రాప్‌లో భాగంగా అధికారి రాధాకృష్ణారెడ్డి యొక్క ఎడమ చేతిని ఫినోఫ్తిలిన్ టెస్ట్ చేయగా లంచం తీసుకున్నట్లు రుజువయింది. అనంతరం తీసుకున్న లంచం డబ్బులను అలాగే ఒఫెన్స్‌లో భాగంగా కారును కూడా జప్తు చేశామని డిఎస్పి శ్రీధర్ మీడియాతో వెల్లడించారు. 12 గంటల పాటు రాధాకృష్ణారెడ్డి ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబి ప్రత్యేక కోర్టులో కోర్టులో హాజరు పరిచిన అనంతరం రిమాండ్కు తరలించారు.

**మూడు మునిసిపాలిటీల్లోనూ రాధాకృష్ణారెడ్డిపై ఆరోపణలు :** ఎల్లంపేట మున్సిపాలిటీలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పోస్టింగ్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూధన్ పోచంపల్లిలో ఉండగా సదరు అధికారి ఆ మున్సిపాలిటీలో సరిగ్గా విధులకు హాజరు అవ్వడని, ఏదైనా పర్మిషన్ల విషయంలోనూ లంచాలు ఇవ్వాలంటూ ఒత్తిడి చేస్తాడని అక్కడి స్థానికుల నుండి ఆరోపణలు జోరుగా ఉన్నాయి. మేడ్చల్ మున్సిపాలిటీ అలాగే ఎల్లంపేట మున్సిపాలిటీలో రాధాకృష్ణారెడ్డి ఇన్చార్జి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా వ్యవహరిస్తున్నారు. ఈయన పని చేసే మూడు మునిసిపాలిటీల్లోనూ నిర్మాణాలు చేపట్టే వారి వద్ద నుండి అడ్డగోలుగా లంచాలు గతంలో తీసుకున్నాడని ఆయా మున్సిపాలిటీల ప్రజల నుండి ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. పలు సందర్భాల్లో బాధితులు లంచం ఇవ్వలేని స్థితిలో ఉంటే రాధాకృష్ణారెడ్డి నిర్దాక్షణ్యంగా వ్యవహరిస్తూ అట్టి నిర్మాణాలను కూల్చివేశారని పలువురు చెబుతున్నారు. గతంలో మేడ్చల్ పట్టణంలో ఓ రిటైర్డ్ ఉపాధ్యాయుడు తనకు పిఎఫ్ ద్వారా వచ్చిన డబ్బులతో చిన్నపాటి మడిగెలు నిర్మించుకుంటే టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణారెడ్డి పెద్ద మొత్తంలో లంచం ఇవ్వాలని హుకుం జారీ చేయగా లంచం ఇవ్వని పక్షంలో అట్టి నిర్మాణాన్ని కూల్చివేయడంతో బాధితుడి సతీమణి మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డిని నిలదీసింది. అంతేకాకుండా లంచం ఇవ్వనందుకే తమ నిర్మాణాన్ని కూల్చివేశారని ఆమె ఆరోపించింది.

## 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఉచిత గుండె పరీక్షలు




హైదరాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) : ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 29 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 వరకు మలక్‌పేటలోని కేర్ హాస్పిటల్స్ ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల తెలిపారు. ఆయన మాట్లాడుతూ గుండె సమస్యలతో బాధ పడుతున్నవారికి ఈ సేవ అందుబాటులో ఉంటుందన్నారు. ముఖ్యంగా యువతలో గుండె సంబంధిత ప్రమాదాలు, అసాధారణతలను ముందుగానే గుర్తించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. అన్ని వయసుల వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్ ప్రోత్సహిస్తోందని అన్నారు. మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, కార్డియాలజీ హెడ్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గుండె జబ్బులకు ప్రధాన కారణాలు అనారోగ్యకరమైన ఆహారం, వ్యాయామం చేయకపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, పొగ త్రాగడం, అధిక మద్యం సేవించడం, అధిక రక్తపోటు, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం కూడా ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. ఛాతీ నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన అలసట, గుండె తడబాటు, లేదా దవడ, వీపు, చేతులు, కాళ్లలో నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటే ముందుగానే గుర్తించవచ్చని చెప్పారు. ముఖ్యంగా యువతలో ఇలా చేయడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ప్రత్యేకంగా ఆహ్వానించిన నియోజకవర్గం నాయకులు, ప్రజలు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం నాయకులు, ప్రజలు బతుకమ్మ,దసరా ఉత్సవాలకు ముఖ్యతిధిగా ఆహ్వానించడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇళ్లు...

**–పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**




పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) : పరిగి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డులో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి శాంతినగర్ కాలనీకి చెందిన జి.యాదయ్య ఇల్లు పైకప్పు కూలిపోయింది. విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుముల వెంకటేష్, రాజేందర్ తోపాటు మున్సిపల్ సిబ్బందితో కలిసి కూలిన ఇంటిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని అలాగే వారికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయిస్తామని కమిషనర్ తెలుపుతూ వారికి ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## వర్షానికి కూలినా ఇల్లు



యాలాల్ సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి : యాలాల్ మండల్‌లోని కురుస్తున్న భారీ వర్షానికి ఇల్లు కూలిపోయింది. ఈ సంఘటన యాలాల మండలం ముకుందాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కేతావత్ దేవమ్మ కూలీ పనులు చేస్తూ తనకున్న ఇంట్లో జీవనం సాగిస్తుంది. కొన్నినెలల క్రితమే భర్త చనిపోయాడు. అయితే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆమె ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇంట్లో ఉన్న వస్తువులు ధ్వంసమయ్యాయి. ఎలాంటి ఆధారం లేని తనకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధితురాలు కేతావత్ దేవమ్మ కోరుతోంది.


## తెగిన కోకట్ బ్రిడ్జ్

**పలు గ్రామాలకు రాకపోకల అంతరాయం**



యాలాల్, సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి : యాలల మండల పరిధిలోని కోకట్ బ్రిడ్జ్ తెగిపోవడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా కాగ్ననది వర్షపు నీళ్లతో పరవళ్ళు దీంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో వరద పెరిగినందున తట్టుకోలేక బ్రిడ్జిపై నిర్మాణం చేసిన సిమెంట్ బెడ్ లేచిపోయింది దీని మూలంగ పలు గ్రామాలకు రాకపోకలకు అందరం ఏర్పడింది ప్రధానంగా రాగాపూర్ ముద్దయిపేట్ ధరూర్ అచ్చుతాపూర్ తదితర గ్రామాలకు ప్రజల తాండూర్ కు రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే ఈ బ్రిడ్జి నిర్మాణం చేసి సుమారుగా 41 సంవత్సరాలు కావస్తుంది ఎన్టీ రామారావు ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల సౌకర్యం బ్రిడ్జిని ఏర్పరచడం జరిగింది. దీని మూలంగా ధరూరు పరిగి వికారాబాద్ పంటి ప్రాంతాలకు ప్రజలు వెళ్లడానికి ఎంతగానో ఉపయోగపడేది ఈ వర్షపాతం కారణంగా బ్రిడ్జి పైనున్న సిమెంట్ బెడ్ లేచిపోవడంతో వాహనాల రాకపోకలు జరగడం కష్టమే కనీసం ద్విచక్ర వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు తాండూర్ నుండి వివిధ గ్రామాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది ముందస్తు జాగ్రత్తగా పోలీసులు శనివారం నుండే వాహనాల రాకపోకలను ప్రజల కోకట్ కాగ్న నది వైపు రాకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు అదేవిధంగా రాగాపూర్ గ్రామం దగ్గర రోడ్డుకు అడ్డంగా వాహనాన్ని నిలిపి ఎటువంటి వాహనాలు రాకుండా చర్యలు చేపట్టారు ఈ బ్రిడ్జి మరమ్మతలను వెంటనే చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వివిధ గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కోకట్ కాగ్న నది బ్రిడ్జిని పరిశీలించిన అధికారులు ప్రజాప్రతినిధులు




యాలాల్ సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి : యాలల మండల పరిధిలోని కూకట్ గ్రామ సమీపంలో ఉన్న కాగ్న నది బ్రిడ్జి బెడ్డు కూలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఈ విషయాన్ని తెలుసుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీప్ జైన్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అక్కడికి చేరుకొని పరిశీలించారు యాలల మండల ప్రజలు వర్షాభావం కారణంగా కూలిపోయిన బ్రిడ్జి వైపు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదేవిధంగా ప్రజల కు ఇబ్బంది కలగకుండా సత్వరంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు మీరు వెంబడి తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి యలల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు అధికారులు ఉన్నారు.

## భక్తులకు ప్రసాదాలు వడ్డించిన మేడ్చల్ ఎమ్మెల్యే...



సికింద్రాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : గత16సంవత్సరాలుగా క్రమం తప్పకుండా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తు భక్తులకు దేవి అనుగ్రహం కల్పిస్తున్న యువజన నాయకులు టింకు గౌడ్ సేవలు అభినందనీయమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లిలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా శనివారం మండపానికి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం మండపం వద్ద ఏర్పాటు చేసిన అల్పాహారం భక్తులకు వడ్డించి భక్తులతో కలిసి ఎమ్మెల్యే కూడా అల్పాహారం స్వీకరించారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

## పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 27,ప్రజాజ్యోతి
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను




మినహాయించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను అంగవైకల్యం కలిగి ఉన్నటువంటి ఉపాధ్యాయులను గర్భిణీ మహిళా ఉపాధ్యాయులను చంటి పిల్లలు ఉన్నటువంటి మహిళా ఉపాధ్యాయులను ఆరు నెలల్లో ఉద్యోగ విరమణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుండి మినాయింపు ఇవ్వవలసిందిగా జిల్లా అదనపు కలెక్టర్ ను వారు కోరారు.

# శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయం మార్కెట్ ధర్మకర్తల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నా ఎమ్మెల్యే సంజయ్ కుమార్


జగిత్యాల టౌన్ సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి)
జగిత్యాల పట్టణంలో ని శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయం మార్కెట్ ధర్మకర్తల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్,నాయకులు నవీన్, రవి,ఆలయ చైర్మెన్ బాశెట్టి లవకుమార్,ధర్మకర్తలు గౌరీశెట్టి గణేష్,బంగ్లా శేఖర్,రాగి వెంకటేశం, వొల్లాల సత్తయ్య,గౌరీశెట్టి సాధన,అనుమల్ల ఉమా భారతి,ఎక్స్ అఫిషియో మెంబర్ రాజన్న శర్మ,నాయకులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతని దర్శించుకున్న రాష్ట్రవికలాంగులశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,సెప్టెంబర్27, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలోనిర్వహిస్తున్న శ్రీ గాయత్రి దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా దుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ మంత్ర అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్, అల్లే గంగసాగర్, వీరబత్తిని శ్రీనివాస్, పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, పోప సభ్యులు,నాయకులు,మహిళలు, తదితరులు, ఉన్నారు.

# కాత్యాయని అవతారంలో దర్శనము ఇచ్చిన దుర్గా దేవి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్27,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రోడ్ గుట్ట రాజేశ్వర స్వామి మార్గం లో కోలువై ఉన్న శ్రీ లక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మొదటి సరిగా జరుపుతున్న శరన్నవ్రతుల ఉత్సవాలలో భాగంగా 2025 సెప్టెంబర్27 శనివారం రోజున దుర్గా మాత కాత్యాయని దుర్గ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు ఉదయం భక్తులచే సత్సంగం, భజనలు, గోవింద నామాలు, గణపతి పూజ ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు యాంసాని మహేష్, సుజాత,కమిటీ సభ్యులు, సత్సంగం సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ పథకంతో యువతను మోసం చేసిన ప్రభుత్వం

## - చిత్తశుద్ధి ఉంటే వెంటనే రుణాలు విడుదల చెయ్యండి
## - రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన న్యాయవాది ఎర్ర రమేష్

మల్లాపూర్ సెప్టెంబర్ 27,ప్రజాజ్యోతి:

ప్రచార హడావుడి మధ్య ఘనంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ పథకం ఇప్పుడు నిరుద్యోగ యువతను కడగండ్లకు నెట్టేసిందాని అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు, న్యాయవాది ఎర్ర రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం ఇంటర్వ్యూలు పూర్తిచేసి, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువతను రుణాల ఆశలతో ఎదురుచూసేలా చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క స్పందన కూడా ఇవ్వకపోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది అన్నారు. స్థానిక ఎలక్షన్లు వస్తాయని రాష్ట్ర



ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిందా లేక నిజంగా యువత భవిష్యత్తు కోసం ప్రకటించిందా?" అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటర్వ్యూలు పూర్తయ్యి ఇంత కాలం అయినా లబ్ధిదారుల లిస్టులు విడుదల చేయకపోవడం, రుణాలు మంజూరు చేయకపోవడం వల్ల యువతలో తీవ్ర నిరాశ నెలకొంది పేర్కొన్నారు. పేద కుటుంబాల కలలు కూలిపోతున్నాయి. స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న విద్యావంతులైన నిరుద్యోగులు ఇప్పుడు ప్రభుత్వంపై నమ్మకానికి తావులేదని మండిపడుతున్నారని, నాలుగు నెలలుగా యువతను ఆటపట్టించారని మండిపడ్డారు. నిజంగా సహాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే ఇంత కాలం మౌనం ఎందుకు అని ఎద్దేవా చేశారు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలి అనే షరతుతో పథకాన్ని అమలు చేయడం పేదలకు తలుపులు మూసినట్టే అవుతుంది అని అన్నారు. "ఇది యువ వికాస్ కాదు.. యువ వంచన" అని న్యాయవాది ఎర్ర రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జవాబు చెప్పి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల లిస్టులు విడుదల చేసి, రుణాల పంపిణీ జరపాలని యువత పక్షాన డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో యువత ఓటు అనే ఆయుధంతో అధికార పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఇక "స్థానిక" సందడి

## - పెద్దపల్లి జిల్లా జెడ్పీటీసీ, ఎం.పి.పీ. స్థానాల రిజర్వేషన్లు ఖరారు
## - 29న విడుదల కానున్న స్థానిక ఎన్నికల షెడ్యూల్

రామగిరి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్థానిక ఎన్నికల ప్రస్తావన ప్రతి సందర్భంలో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికలు శనివారం వెలువడిన రిజర్వేషన్ల ప్రక్రియతో మరింత వేడి పుట్టించాయి. ఈ నెల ఇరవై తొమ్మిదవ తేదీన స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని అధికారిక సమాచారం అందింది. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అఖిలపక్షాల సమక్షంలో డ్రా పద్ధతిలో జెడ్పీటీసీ, ఎం.పి.పీ. స్థానాల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఇందులో జెడ్పీటీసీ స్థానాలు పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, అంతర్గాం బి.సి. మహిళలకు, ఓదెల, కమాన్పూర్ ఓ.సి. మహిళలకు, జూలపల్లి ఎస్.సి. మహిళలకు, సుల్తానాబాద్, రామగిరి, మంథని బి.సి. జనరల్ కు, ఎలిగేడు, ముత్తారం ఓ.సి. జనరల్ కు, ధర్మారం, పాలకుర్తి ఎస్.సి. జనరల్ కు కేటాయించారు. ఎం.పి.పీ. స్థానాలు పెద్దపల్లి, ఓదెల, కమాన్పూర్ ఓ.సి. జనరల్ కు, కాల్వ శ్రీరాంపూర్, మంథని, ముత్తారం ఓ.సి. మహిళలకు, సుల్తానాబాద్ బి.సి. మహిళలకు, ఎలిగేడు, పాలకుర్తి ఎస్.సి. జనరలకు, జూలపల్లి ఎస్.సి. మహిళలకు, ధర్మారం, అంతర్గాం, రామగిరి బి.సి. జనరల్ కి రిజర్వ్ చేశారు. ఈ ప్రక్రియతో జిల్లాలో స్థానిక ఎన్నికల వాతావరణం మరింత రగిలిపోగా, పార్టీలు, అభ్యర్థులు ముమ్మరంగా సిద్ధమవుతున్నాయి.




రామగిరి జెడ్పీటీసీ, ఎం.పి.పీ రెండు స్థానాలు బి.సి. జనరల్ :
పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం డ్రా పద్ధతిలో వెలువడిన రిజర్వేషన్ల ప్రకారం రామగిరి మండలానికి చెందిన జెడ్పీటీసీ, ఎం.పి.పీ. స్థానాలు రెండూ బి.సి. సాధారణ వర్గానికి కేటాయించబడ్డాయి. ఈ కేటాయింపుతో అధికార, ప్రతిపక్ష పార్టీల బి.సి. వర్గ నాయకులలో రాజకీయ ఆకాంక్షలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల వాతావరణం చురుకుగా మారగా, రామగిరి మండలంలో జెడ్పిటిసి ఎంపీపీ రెండు స్థానాలు బి.సి. జనరల్ రిజర్వేషన్ కేటాయింపబడిన కారణంగా పోటీ మరింత హోరాహోరీగా మారే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్ నుంచి బలమైన బి.సి. నేతలతో పాటు , బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన బి.సి. నాయకులు కూడా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనతో ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో అభ్యర్థుల ఎంపిక, పార్టీల వ్యూహాత్మక చర్చలు రామగిరి మండలంలో ఎన్నికల హడావుడిని మరింత రగిలించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వేములవాడలో ఏడొద్దులకే బతుకమ్మ ప్రత్యేకత

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- బతుకమ్మ అమ్మవారి ఊరేగింపులో ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి):

వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి బతుకమ్మ తెప్ప వరకు నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ
వేములవాడ పట్టణములో జరిగే సద్దుల బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.
వేములవాడలో 7 రోజులకు బతుకమ్మ పండుగ జరుకోవడం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత అన్నారు.
ఇక్కడికి వచ్చిన కొడళ్లు, ఇక్కడి ఆడ బిడ్డలు తమ పుట్టిన, మెట్టిన ఇంట్లో



కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు.
ప్రకృతి ఆరాధ్య పండుగ, మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని కొలిచారు.
బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ కష్టసుఖాలనూ, ప్రేమా ఆప్యాయతల్నీ బతుకమ్మ పాటలుగా మేళవించడం అందులో భాగం అని అభివర్ణించారు.
పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని చాటి చెప్పారు.
మున్సిపల్ పక్షాన పట్టణంలో సద్దుల బతుకమ్మ, దసరాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.
గతంలో దసరా సందర్భంగా పట్టణంలో 700 లైట్స్ ఏర్పాటు చేస్తే ప్రస్తుతం 900 పై చిలుకు లైట్స్ ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు.
వేములవాడ పట్టణ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# గర్భస్థ పూర్వ పిండ లింగ నిర్ధారణ కమిటీ సమావేశం

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల అధ్యక్షతన గర్భస్థపూర్వ పిండ లింగ నిర్ధారణ( పి సి పి ఎన్ డి టి) జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహిం%ఎష్టుతీబ%. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని ప్రవేట్ ఆసుపత్రుల స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు మరియు రేడియాలజిస్టులకు గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని తెలుసుకోవడానికి ఉపయోగించే పరీక్షలను కొందరు దుర్వినియోగం చేస్తూ పుట్టబోయేది ఆడబిడ్డ అయితే అబార్షన్లకు పాల్పడుతున్నారని వీరిని గుర్తించవలసిన ఆవశ్యకతను వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేసినారు. ఎన్జీవో మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పి సి పి ఎన్ డి కమిటీ మెంబర్ మాట్లాడుతూ స్కానింగ్ రెన్యువల్స్ రిజిస్ట్రేషన్లు సర్టిఫికెట్లను ప్రదర్శింపజేయవలనని, సర్టిఫికెట్లలో రేడియాలజిస్ట్ పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిందిగ, ఫారం ఎఫ్ యందు రేడియాలిస్టులు, గర్భిణీల సంతకములతో తప్పనిసరిగ పొందుపరచవలసిందిగా, లింగ నిర్ధారణ పరీక్షలు జరపడం, భ్రూణ హత్యలకు శిశు హత్యలకు పాల్పడడం మీ




దృష్టికి వచ్చినట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టోల్ ఫ్రీ నెంబర్ 94400 54641 తెలియపరచాలని చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కమిటీ సమావేశంలో ప్రోగ్రాం మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, ప్రోగ్రామ్ అధికారులు డిప్యూటీ డెమో రాజకుమార్ గార్లు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం

- ఏటీసీ నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మండేపల్లిలో ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విప్

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్-27: (ప్రజా జ్యోతి)
విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రూ. 2,324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటీఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా(ఏటీసీ) అప్ గ్రేడ్ చేస్తుండగా, వాటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో శనివారం ప్రారంభించగా, తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఆరు కోర్సులతో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతికకేంద్రం(ఏటీసీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పరికరాలు, యంత్రాలు, వాటి పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతలు చూస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారని వివరించారు.



మారుతున్న కాలానికి అనుగుణంగా యువత, విద్యార్థులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా కంపెనీ అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ కేంద్రాలు శనివారం ప్రారంభించారు రుద్రంగిలో రూ. 43 కోట్లతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏటీసీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఏటీసీల్లో నైపుణ్య శిక్షణ పొందిన యువతకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏటీసీలో విద్యార్థులకు నేర్పిస్తున్నామని వివరించారు. జిల్లాలోని ఏటీసీలో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏటీసీ కోర్సుల వైపు కూడా ప్రోత్సాహించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా యువత బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నగరంలోని సర్కిల్ ఆఫీసులో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ ఈ రమేష్ బాబు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ పలుమార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినారని మంత్రి పదవికి తృణపాయంలో రాజీనామా చేశారన్నారు. ఆయన స్వాతంత్ర పోరాట యోధులని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇలు కే ఉపేందర్ జంపాల రాజం పి చంద్రమౌళి ఎస్సే ఓ రాజేంద్రప్రసాద్ ఏవోలు లక్ష్మణ్ అరవింద్ ఏ డి ఈ లు నాయిని అంజయ్య జి శ్రీనివాస్ కిరణ్ కుమార్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పి ఓ బండారి చంద్రయ్య రఘుపతి శ్వేత లావణ్య సంపత్ కుమార్ మునీందర్ రమేషు సజియా తబుసం మంచాల రమేష్ కుసుమ శ్రీనివాస్ శ్రీహరి బీసీ సత్యనారాయణ పార్వతి షఫీ



విష్ణు మాధవి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### -డాక్టర్ రామారావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్

ముదిగొండ: (ప్రజాజ్యోతి) సెప్టెంబర్: 27

తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు ముదిగొండ పి యచ్ సి లో ఘనంగా నిర్వహించారు 7వ రోజు వేపకాయల బతకమ్మా వేడుకలలో మహిళ అధికారులు సిబ్బంది



తో కలిసి వైద్యాధికారి అంకం అరుణాదేవి పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకుమలతో పూజలు చేశారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ అటలు పాటలతో వైద్యాధికారి సిబ్బంది సందడి చేశారు ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అంకం అరుణదేవి, సిఎచ్ఓ మధుసుధణరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద ఫార్మసిస్ట్ సత్యవతి యమ్ యల్ యచ్ పి లు దేవేందర్, ప్రవీణ్ , మరియు ఏ యన్ యమ్ లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలసి కట్టుగా పని చేసి పనిచేయాలి.

### స్థానిక సంస్థల ఎన్నికల సన్న హక సమావేశం

### పాపటపల్లి లో బూతు కమిటీ సభ్యులతో సమావేశం

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల సన్నాహక సమావేశం లో పాపటపల్లి,ఎంపీటీసీ పరిధిలో ముఖ్య నాయకులు బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపటపల్లి ఎంపీటీసీ ఇంచార్జ్ ఎండీ ఖాదర్ బాబా,వి ర్ బంజార్ ఇంచార్జ్




పాలకపాటి శేషగిరి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలసి కట్టుగా పని చేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధిలో భాగంగా తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గం లో ఉన్న ఏకైక మండలం రఘునాథపాలెం మండలం ఈ మండలం అభివృద్ధికి ఎన్నడు లేని విధంగా ఈ 22 నెలల పాలనలో ఎవరు ఊహించని విధంగా నిధులు సమకూర్చి అభివృధి చేశారు. ఈ సంక్షేమం అభివృద్ధి నీ గ్రామం లోని ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారికి వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డి. నాగేష్, వీ. వెంకట్ నారాయణ, బి. లక్ష్మణ్ గౌడ్ , టీ. రవీందర్,కె.నాగేశ్వరరావు, ఆరంపుల వెంకటేశ్వర్లు, దస్తగిరి, ఎల్లేశ్వరరావు, కొండయ్య, ఐ.శివసాయి, తదితరులు

## శివాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మట్టా దయానంద్

సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి)

పట్టణ శివారులో గల వెంగళరావు నగర్ శివాలయం అభివృద్ధి పనులు జరుగుతుండగా, వాటిని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పరిశీలించారు. పనులు



మంచిగా చేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా,శివాలయాన్ని అందంగా తీర్చిదిద్దాలని వారికి ఆదేశించారు. త్వరగా పూర్తయితే భక్తులకు పూజలు చేసుకునేందుకు సౌకర్యంగా ఉ ంటుందని అన్నారు. ఆయన వెంట మలిరెడ్డి మురళి రెడ్డి, మాజీ వార్డ్ కౌన్సిలర్ నాగులు మీరా, భాస్కర్ కాలనీవాసులు ఉన్నారు.

## ధాన్యలక్ష్మీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

భద్రాచలం, సెప్టెంబరు 27,ప్రజాజ్యోతి :

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్ననవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి



వేడుకల్లో భాగంగా శనివారం అమ్మవారు ధాన్యలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే సామూహిక కుంకుమార్చన, విష్ణు సహస్రనామ పారాయణం వైదిక సిబ్బంది పఠించారు. చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్రావు వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు. నేడు అమ్మవారు విజయలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూజీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉ ద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉ ందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపయనంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను



విజయవంతంగా అమలుచేయాలని అన్నారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, పద్మశాలి కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మరాజేశ్వర రావు, జిల్లా లక్ష్మినారాయణ, పెండెం జనార్ధన్, వెలిగేటి చంద్ర మోహన్, బండారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, కోరుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం,గడ్డ సునీత, వింజమూరి సంధ్యారాణి, గజ్జెల్లి వెంకన్న, తాటి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మోడెపల్లి కృష్ణమాచారి, కత్తి నెహ్రూ గౌడ్,పెళ్లూరి విజయ్ కుమార్,కమర్తపు గోపాలరావు,సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు,ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యం

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్**

**పద్ధతిలో ప్రారంభించిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మనకు మంచి నైపుణ్యం ఉంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏటిసి కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏటిసి ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మంచి శుభవార్త చెప్పారని, వచ్చే సంవత్సరం నుంచి ఏటిసి లలో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు 2 వేల రూపాయలు స్టైపెండ్ అందించడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుత ఏ.టి.సి. కేంద్రం ద్వారా అందించే నైపుణ్య కోర్సులు, అందుబాటులో ఉన్న పరికరాలు ప్రపంచ స్థాయి పోటీ పడేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐటిఐ - ఏటిసి కోర్సుల పట్ల ఏవైనా అపోహలు ఉ ంటే తొలగించాలని, భవిష్యత్తు తరాలకు ఉ పయోగపడేలా కోర్సులను డిజైన్ చేశామని అన్నారు.ఏ.టి.సి. కోర్సులను పక్కాగా నేర్చుకొని మన నైపుణ్యాలను పెంచుకుంటే నెలకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు కూడా భవిష్యత్తులో సంపాదించే అవకాశం లభిస్తుందని, మంచి స్కిల్ ఉన్న వర్కర్ల కోసం పరిశ్రమలు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.మనకు ఉన్న స్కిల్ ఆధారంగానే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.మన దేశంలో ఉత్పత్తి రంగం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, నైపుణ్యం కలిగిన వర్కర్ల డిమాండ్ ఎల్లప్పుడూ ఉ ంటుందని అన్నారు.రాబోయే 10 సంవత్సరాలలో దేశంలో చాలా వరకు ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే





అందుబాటులో ఉంటాయని,అటువంటి వాహనాల మెకానిక్స్ పై నైపుణ్య శిక్షణ ఒక కోర్సు ద్వారా అందిస్తున్నామని అన్నారు. మనం డిగ్నిటీ ఆఫ్ లేబర్ ను గౌరవించాలని, నైపుణ్యం ఉపయోగించి చేసే ఏ పని తక్కువ కాదని అన్నారు. ప్రస్తుతం చైనా నుంచి ప్రపంచానికి ఎక్కువగా ఉత్పత్తి పరికరాలు ఎగుమతి అవుతున్నాయని, మన దగ్గర కూడా ఉ త్పత్తి రంగంలో నైపుణ్య శిక్షణ పెరిగితే డిమాండ్ లభించే మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు.నైపుణ్య కోర్సులు ముగిసిన తరువాత ఉపాధిలో చేరే సమయంలో ఎప్పుడు మొదట జీతం గురించి ఆలోచించ వద్దని,ఒక కంపెనీలో చేరి మన నైపుణ్యాలను ప్రదర్శించి బాగా పనిచేస్తే దశల వారీగా మన ఎదుగుదల ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మంచి కెరియర్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మన ఇంటి దగ్గరే పని దొరకాలని అనుకుంటే జీవితంలో ఎటువంటి ఎదుగుదల ఉ ండదని అన్నారు.ఇంటర్ తర్వాత బిట్స్ పిలాని కాలేజ్ లో సీటు వచ్చినప్పుడు ఎందుకు దూరం పోవాలని ఆలోచిస్తే నేడు కలెక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు.మనం చేసిన నైపుణ్య కోర్సులకు అనుసంధానంగా మరింత పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విజ్ఞానం ఎక్కడి నుంచి దొరికిన తెలుసుకోవాలని, కళాశాలలో చెప్పిన దానికి అదనంగా మన వంతు ప్రయత్నంగా విజ్ఞానం పొందేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్,కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, శిక్షకులు, విద్యార్థులు,తదితరులు పాల్గోన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఇల్లందు, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అమలు చేయడాన్ని హర్షిస్తూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కోరం



కనకయ్య ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ. 500 గ్యాస్ సిలిండర్, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మేకల మల్లిబాబు యాదవ్, యదళ్లపల్లి అనసూయ, జాఫర్, స్వరూప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయిని అక్రమ రవాణా చేస్తే వారి ఆస్తులను కూడా ఫ్రీజింగ్ చేస్తాం

### - ఏడుళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరావు

పినపాక, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):

ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారిని జైలుకు పంపించడమే కాక వారి యొక్క ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరావు తెలిపారు. ఆ ప్రకారంగానే
తేదీ: 29.06.2024 న ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో నమోదైన %జతీ.చీశీ.78/2024, ఖ/o 8(ు) తీ/ష 20(ు)(అఱ)(జ), 27గా, 29 శీట చీణూూ-ాాష్%-1985 కేసులో




ముద్దాయిల మరియు వారి బంధువుల యొక్క ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ లో భాగంగా వారి పేరు మీద ఉన్న ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో, నాలుగు మోటార్ సైకిల్ లు , మూడు గృహాలను గుర్తించి గౌరవ చెన్నై కాంపిటెంట్ అథారిటీ వారికి పంపగా , వాటిలో నుంచి ఒక ట్రాక్టర్,ఒక కారు,ఒక ఆటో, నాలుగు మోటార్ సైకిల్ల కు సంబంధించి గౌరవ చెన్నై కాంపిటెంట్ అథారిటీ వారి ద్వారా ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకోవడం జరిగింది .వీటి విలువ మొత్తం సుమారు 23 లక్షలు కలదు.గౌరవ కోర్టు వారి ఉత్తర్వులతో ఇట్టి కేసులో ముద్దాయిలయిన నలుగురికి సంబంధించిన ఆస్తులను మరియు వారి బంధువుల ఆస్తులను ఫ్రీజింగ్ చేయడం జరిగిందని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.
ప్రభుత్వ నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసి సంపాదించిన ముద్దాయిల ఆస్తులను మరియు అట్టి డబ్బుతో వారి బంధువుల పేరు మీద కొనుగోలు చేసిన ఆస్తులను కూడా ఫ్రీజింగ్ చేయడం జరిగిందని వెల్లడించారు. కావున ఎవరయినా గంజాయి అక్రమ రవాణా, సరఫరా, అమ్మడం ,కొనడం చేస్తూ పట్టుబడిన, వారిని జైలుకు పంపించడమే కాక, తర్వాత గంజాయి ద్వారా సంపాదించిన వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

## చిన్నారుల ప్రాణాలంటే అంత అలుసా!

**-కాలం చెల్లిన తినుబండారాల అమ్మకాలు!**
**-ఇల్లందులో ఓ సూపర్ మార్కెట్ నిరంతరం ఇదే తంతు!**
**-గతంలో కాలం చెల్లిన వస్తువుల అమ్మకాలు!**
**-అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**
**-ఇల్లందు వైపు కన్నెత్తి చూడని ఫుడ్ సేఫ్టీ అధికారులు?**
**-అధికారుల సహకారం ఉందనే ధైర్యమా?**

ఇల్లందు, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:

పట్టణంలోని ఓ సూపర్ మార్కెట్ నిర్వాహకులకు చిన్నారుల ప్రాణాలంటే అంత అలుసుగా కనిపిస్తుందా అనేది అర్థం కానీ పరిస్థితి. ప్రస్తుత సమాజంలో ప్రజల ప్రాణాలు ఏమైతే మాకేంటి... మాకు రావాల్సిన డబ్బులు వచ్చాయి కదా అనుకునే వ్యాపారులు కొందరే ఉంటారు. ఆ కోవకే చెందిన ఓ వ్యాపారి ఇల్లందులో ఉండడం కొంత ఆలోచించాల్సిన విషయమనే చెప్పొచ్చు. నాణ్యతగా వ్యాపారం చేసి వినియోగదారుల మన్ననలు పొందాల్సిన ఆ వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించడం కొంత ఆలోచించాల్సిన విషయమనే చెప్పొచ్చు. ఈనెల 27న ఉ దయం 11 గంటల తర్వాత వినియోగదారుడు కుమార్తె కోసం తినుబండారాలు కోనేందుకు మెయిన్ రోడ్డులోని ఆర్సీయం చర్చి సమీపంలో గల ఓ సూపర్ మార్కెట్ కు వెళ్లి చాక్లెట్స్ కొనుగోలు చేసి, వాటికీ సంబందించిన బిల్ కూడా తీసుకున్నాడు. ఇంటికి వెళ్లి ఆ తినుబండారాలను గమనించగా అందులో ఒకటి 2024 నవంబర్ లో తయారై, 2025 జులై లో కాలం పూర్తయిందని చూసి షాక్ కు గురయ్యాడు. దీంతో సదరు వినియోగదారుడు ఆ సూపర్ మార్కెట్ కు వెళ్లి ఏమిటని ప్రశ్నించగా అంతన పొంతనలేని సమాధానం చెప్పినట్లు సదరు వ్యక్తి తెలిపాడు. ఆ సూపర్ మార్కెట్ లో తరచుగా కాలం చెల్లిన తినుబండారాల అమ్మకాలను జోరుగా కొనసాగిస్తున్నట్లు, నిత్యం ఇదే తంతు పునరావృతం కావడం విశేషం. గతంలో సైతం ఆ సూపర్ మార్కెట్ లో పలు మార్లు కాలం చెల్లిన వస్తువులు,





పిండి, ఇతర సామాగ్రిని అమ్మడం జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి.
కాలం చెల్లిన వాటితో ఏమైనా ప్రాణాపాయం జరిగితే
కాలం చెల్లిన తినుబండారాల వల్ల చిన్నారులకు ఏమైనా ప్రాణాపాయం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సదరు సూపర్ మార్కెట్ నిర్వాహకులు కాలం చెల్లిన వస్తువులను ముందుగానే గుర్తించి వాటిని తొలగించకపోవడం ఏమిటది పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు.
కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారులు
ఫుడ్ సేఫ్టీ అధికారులు తప్పనిసరిగా హెూటల్స్, రెస్టారెంట్స్, బేకరీలు, కిరాణా షాపులు, సూపర్ మార్కెట్ లు, సినిమా థియేటర్లలోని క్యాంటీన్స్ లలో నిరంతరం కాలం చెల్లిన వస్తువులు, ఇతరత్రా ఏవైనా అమ్మకాలు జరుపుతున్నారా అని తనిఖీలు చేయాల్సి ఉంటుంది. కానీ సుమారుగా పదేళ్లకు పైగా ఇల్లందులో ఫుడ్ సేఫ్టీ అధికారులు వారి పరిధిలో ఉన్న దుకాణాలు, బేకరీలు, సూపర్ మార్కెట్లు, థియేటర్లలోని కాంటీన్స్, హెూటల్స్, రెస్టారెంట్స్ లలో తనిఖీలు చేసి వాటి నిర్వాహకులకు జరిమానా, కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవనేది వాస్తవం. ఏదో బాధితుడు ద్వారా సంబంధిత అధికారికి సమాచారమిస్తే ఎదో మొక్కుబడిగా వచ్చి వెళ్ళడమే వారి వంతు అనే బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. సదరు దుకాణాలు, బేకరీలు, సూపర్ మార్కెట్లు, థియేటర్లలోని కాంటీన్స్, హెూటల్స్, రెస్టారెంట్స్ నిర్వాహకులతో ఏమైనా లోపాయికారి ఒప్పందాలు ఉ న్నాయా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇల్లందులోని దుకాణాలు, బేకరీలు, సూపర్ మార్కెట్లు, థియేటర్లలోని కాంటీన్స్, హెూటల్స్, రెస్టారెంట్స్ లలో తనిఖీలు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు, కాలం చెల్లిన తినుబండారాలు, వస్తువుల అమ్మకాలు జరిపిన వారిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటాం: శరత్, ఫుడ్ సేఫ్టీ అధికారి
ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల శ్రీ గాయత్రి సూపర్ మార్కెట్ లో కాలం చెల్లిన చిన్నారుల తినుబండారాల అమ్మకాలు జరిగాయని ఆధారాలతో సహా తన దృష్టికి వచ్చింది. త్వరలోనే ఈ విషయంపై విచారణ నిర్వహించి, సదరు సూపర్ మార్కెట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భవిష్యత్తులో మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం.

## అర్ధరాత్రి భారీ వర్షంలోనూ ....

భద్రాచలం టౌన్ సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:

పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి చెట్ల కొమ్మలు విరిగి కరెంటు తీగలపై పడటంతో పలు కాలనీలు అంధకారంలో మునిగిపోయాయి. ఐటీడీఏ ఆఫీసు సమీపంలో చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్‌పై పడటంతో వెంకటేశ్వర కాలనీ, మెడికల్ కాలనీ, ఆదర్శనగర్, రాజీవ్ నగర్, సుందరయ్య నగర్, శ్రీరామ్ నగర్ కాలనీలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో వర్షాన్ని లెక్క చేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ పదిలం శ్రీను, లైన్మెన్ త్రినాద్ రెడ్డి , జూనియర్ లైన్మెన్ జగదీష్ రాత్రివేళే ఘటనాస్థలానికి చేరుకుని చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్‌ను పునరుద్ధరించారు. భారీ వర్షంలోనూ ప్రాణాపాయాన్ని కూడా లెక్క చేయకుండా శ్రమించి ప్రజలకు విద్యుత్ అందించి వృత్తి పట్ల తమకున్న అంకిత భావాన్ని చాటుకున్నారు.



# రజక సంఘం మండల అధ్యక్షులుగా శ్రీపతి దత్తు

**ఎమ్మెల్యే సహకారంతో రజకుల సమస్యలు పరిష్కరించేలా కృషి**
**రజక సంఘం మండల అధ్యక్షులు శ్రీపతి దత్తు**

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 27
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి రజక సంఘం మండల కమిటీని జిల్లా అధ్యక్షులు గూపన్ పల్లి శంకర్,13 గ్రామాల రజక సంఘం మండల నాయకుల ఆధ్వర్యంలో శనివారం సాయిబాబా ఆలయంలో నూతన అధ్యక్షునిగా చంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీపతి దత్తును మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా





అధ్యక్షులు గూపన్ పల్లి శంకర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా గంగాధరోల్ల బాబయ్య, (సిర్నాపల్లి) ప్రధాన కార్యదర్శిగా కలిగోట్ ప్రదీప్, కోశాధికారిగా దుబ్బాక గంగారం, సలహాదారులు బాబు శరత్, గంగాధర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, కొరట్పల్లి నరసయ్య,మోహన్, చాకలి కల్లు గంగారం, జిల్లా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రజక సంఘం మండల అధ్యక్షులు శ్రీపతి దత్తు మాట్లాడుతూ తన పైన ఉన్న నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రజక సంఘ కుల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సహకారంతో రజకుల సమస్యల సాధనకై కృషి చేస్తానని ఆయన తెలిపారు. రజకుల హక్కుల సాధనకై పోరాడటానికి రజక కుల నాయకులందరూ సహకరించాలన్నారు. రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన దాని కనుగుణంగా జిల్లా కమిటీ నుండి మండల కమిటీ వరకు అన్ని కమిటీలతో అందరు ఐక్యంగా ఉండాలన్నారు. రజకుల హక్కులు ఏవైతే ఉన్నాయో వాటిని రజక కులాస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమాత 13వ వార్షికోత్సవం

**దుర్గామాత సన్నిధిలో మహా అన్నదానం**

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 27
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి బస్టాండ్ ప్రాంగణంలో శరన్నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ దుర్గా మాత





వద్ద అన్న సత్రం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దుర్గా మాత దేవిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్వాములు పాటలు, ఆటలతో పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చుకొని మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులు తండోప తండాలుగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహా అన్నదాన సత్రాన్ని విజయవంతం చేసిన భక్తులకు వివిధ గ్రామల ప్రజలకు,స్వాములకు దుర్గామాత కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ ప్రజలు, భక్తులు,అమ్మవారి మాల భక్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పలువురు ఐపీఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..



అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# దసరా వేళ.. మహిళలకు చెక్కుల పంపిణీ సంబురాలు

## సుమారు 400 మందికి కళ్యాణ లక్ష్మి,250 మందికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

## వీధివ్యాపారులకు 3.64 కోట్ల రుణాల చెక్కుల అందజేత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27,( ప్రజాజ్యోతి ): దసరా పర్వదినం శుభవేళ శనివారం మిర్యాలగూడ పట్టణంలో మహిళల



పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని స్థానిక ఎస్వి గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు రుణాల మంజూరు చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 400 మంది లబ్ధిదారులకు 4.64 కోట్ల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 250 మంది లబ్ధిదారులకు 90.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, వీధి వ్యాపారులకు బ్యాంకు లింకేజీ ద్వారా 19 మహిళా సంఘాలకు3.64కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం 50 మంది మహిళలకు సామూహిక సీమంతం కార్యక్రమాలు ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో సన్న బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం లాంటి పథకాల ద్వారా ప్రతి పేదవాడికి సంక్షేమాలు అందిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అందిస్తూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎన్నికలకు ముందు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ఎన్నికల అనంతరం కొన్ని అనివార్య కారణాల వలన నిలిపివేయటం జరిగిందని, కాదా గత మూడు నెలల కిందట ఈశ్వర బంధం కార్యక్రమం ప్రారంభించామని, ఇప్పటివరకు 70,000 మందికి భోజనాలు పంపిణీ చేశామన్నారు. గతంలో ప్రకటించినట్లు శ్రీనివాస కళ్యాణ శుభమస్తు పెళ్లి కానుకను విజయదశమి రోజు నుండి పునః ప్రారంభి స్తామన్నారు. గతంలో చేసిన సేవా కార్యక్రమాలను యధావిధిగా కొనసాగిస్తామన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం రాజకీయ నాయకుల కాకుండా సామాజిక సేవకుడిగా ఎమ్మెల్యే చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలైనా సేవా కార్యక్రమాలు అయినా పేద ప్రజలకు అందించే అందించడంలో తన మార్కు చూపెట్టడం ఎమ్మెల్యే నైజమని మరోసారి నిరూపించాడన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, పలు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపిఓలు మమత, సూపర్వైజర్లు పద్మ నాగమణి లీలా కుమారి కవిత, మెప్మా అధికారి బక్కయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి,పాదిల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర



మొదటిపేజీ తరువాయి..

కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు-కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు-న్నారని మాజీ మంత్రి కేటీ-ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎ÷-లాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు-తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు-పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పె÷-ళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు.
ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మార్పు మార్పు అని ప్రజలని ఏమార్చడం తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గ్యారెంటీ- కార్డులను ప్రతి ఇంటికి పంచారని, నేడు బాకీ కార్డులను తాము అదే ఇండ్లకు పంచుతామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రజినీకాంత్ లాగా మాట్లాడి, ఎన్నికల తర్వాత గజినీకాంత్ లాగా రేవంత్ రెడ్డి మారిపోయారని ఎద్దేవా చేశారు. కెటిఆర్ తదితరులతో కలిసి తెలంగాణ భవన్‌లో బాకీ కార్డులు విడుదల సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్ల ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ప్రజలు నిలదీయాలని సూచించారు. జయసూర్య రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అయ్యారని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ప్రారంభించిన వాటికి సిఎం రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ అమలు చేసిన పథకాలకు కటింగ్ చేస్తున్నారని, అయితే రిబ్బన్ కటింగ్ లేదంటే సంక్షేమ పథకాలకు కటింగ్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఎంతసేపూ అక్రమ కేసులతో ప్రభుత్వాన్ని నడపలేవని రేవంత్ కు చురకలంటించారు. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంకలో ప్రజలు తిరగబడ్డరని, రేవంత్ ప్రభుత్వానికి కాలం దగ్గర పడుతుందని హెచ్చరించారు. ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని, బాకీ కార్డుతో అప్పుడు ప్రజలు మిమ్మల్ని గల్లా పట్టుకొని అడుగుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రశ్నిస్తామన్నారు. తాము ప్రశ్నిస్తే తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## 75 ఏళ్లునిండిన వారంతా పదవులకు దూరం

మొదటిపేజీ తరువాయి..

కీలక నిర్ణయాలు జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను మినహాయించి, 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ తప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త వాళ్లకు అవకాశాలు ఇవ్వడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశాలపై గతంలో విజయవాడలో జరిగిన పార్టీ మహా సభల్లోనే ప్రధానంగా చర్చ జరిగింది. అమలులో కొంత ఆలస్యమైనా మొత్తానికి పంజాబ్ లో జరిగిన మహా సభల్లో కచ్చితంగా అమలు చేయాలని కామ్రేడ్లు అనుకున్నారు. దానికి అనుగుణంగానే 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ కీలక పదవుల నుంచి తప్పించారు. సాధారణంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు అందరూ పార్టీకి సంబంధించినటు-వంటి భవిష్యత్తు కార్యాచరణపై, రాజకీయ అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, బయటి రాజకీయాలు కాకుండా పార్టీలో అంతర్గతంగా తలెత్తే సమస్యలను, వాటిని పరిష్కరించే పని కంట్రోల్ కమిషన్ చూస్తుంది. కంట్రోల్



కమిషన్ కు చైర్మన్, సెక్రెటరీ ఉంటారు. మొత్తం 9 మంది సభ్యులు ఈ కమిషన్ లో ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నారాయణ ఇక క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటారు. నారాయణ ప్రజా పోరాటాలతోనే కాదు, తన మాటల తూటాలతోను ప్రజల్లో, పత్రికల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. సీపీఐ నారాయణ, చికెన్ నారాయణ, అంతేకాదు ఇతర పార్టీలు నారాయణకు ఎన్నో బిరుదులు ఇచ్చాయి. ఎన్నో విమర్శలు కూడా చేశారు. కొన్నిసార్లు అయితే నోరు పారేసుకునే నారాయణ అని కూడా అతడ్ని కామెంట్ చేశారు. అయితే, సీపీఐ నారాయణ మాత్రం ఎప్పుడు తన శైలి మార్చుకోలేదు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వాలపై తన మాటల తూటాలతో పేలుస్తూనే ఉండేవాడు. జాతీయ స్థాయిలో గత కొంతకాలంగా పని చేస్తున్న నారాయణ దేశవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్న ఎక్కడ ఉన్నా సరే, ప్రతిరోజు కీలక అంశాలపై స్పందిస్తూనే ఉంటారు. అంతెందుకు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, గవర్నర్లు, రాష్ట్రపతులు ఇలా ఎవరిని సీపీఐ నారాయణ వదల్లేదు.

# స్థానిక ఎన్నికల్ని వాయిదా వేయండి.!



మొదటిపేజీ తరువాయి..

కోర్టుకు తెలిపారు. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతమే ఉండాలనే చట్టం తెలంగాణలో ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. నూతన జీవో వల్ల రిజర్వేషన్ల పరిమితి 67 శాతానికి చేరిందని, బీసీ రిజర్వేషన్లు 35 శాతం పెంచుతూ 2018లో జీవో ఇచ్చారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. 2018లో ఇచ్చిన జీవోను ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసిందని గుర్తుచేశారు. తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 69 శాతానికి పెంచారు కదా? అని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టి రిజర్వేషన్ పెంచారని, ప్రస్తుతం అది సుప్రీంకోర్టు విచారణలో ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది హైకోర్టుకు ధర్మాసనానికి తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏను సవరిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేశారని, అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశంపై జీవో ఎలా జారీ చేస్తారని హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంటే జీవో జారీ చేయొచ్చు అని ఏజీ కోర్టుకు తెలిపారు. అలా జీవో జారీ చేయొచ్చని ఏవైనా తీర్పులు ఉంటే చూపించాలని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నిర్ణయం చెప్పేందుకు తమకు రెండ్రోజుల సమయం కావాలని ఏజీ కోరగా న్యాయస్థానం అనుమతిచ్చింది. అక్టోబరు 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా? అని తెలంగాణ ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను అక్టోబరు 8కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దసరా సెలవుల తర్వాత దీనిపై తమ వాదనలు వినాలని తెలంగాణ అడ్వకేట్ జనరల్ హైకోర్టును కోరారు. అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వమని చెప్పారు. దీంతో పూర్తిగా మీరు చెప్పినప్పుడు వింటామని జడ్జి చెప్పారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వాన్ని అడిగి చెప్తామన్న అడ్వకేట్ జనరల్ కోర్టు వారికి చెప్పారు. ఈ క్రమంలో.. నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఎన్నికల కమిషన్ను హైకోర్టు ప్రశ్నించింది. దీంతో నోటిఫికేషన్ కు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎన్నికల కమిషన్ కోర్టుకు తెలిపింది. ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని కోర్టుకు తెలిపింది. మరోవైపు.. నోటిఫికేషన్ వచ్చినా, ఈ పిటిషన్లను మెరిట్ ఆధారంగా విచారిస్తామని హై కోర్టు క్లారిటీ ఇచ్చింది.

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

హైదరాబాద్, సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు-చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967